జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


రంగారెడ్డి ఆదివారం 19 అక్టోబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



నవతరం యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ "సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రకటించింది

ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుంది

ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం

# సేనతో సేనాని

**విజయవాడ**

రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేందుకు "సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుంది. మార్పు కోరుకుంటే రాదు - మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుంది. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకు నేందుకు రిజిస్టర్ చేసుకునే అవకాశాల్ని కల్పించారు. సేనతో సేనాని కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30 వరకు విశాఖపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో విస్తృత స్థాయిలో జరిగింది. జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, యువత వేలాదిగా పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగంలో పార్టీ భవిష్యత్ ప్రణాళికలు, ఉత్తరాంధ్ర అభివృద్ధి, సమాజ సేవలు చర్చించారు. పోరాటం చేసేవాడే వీరుడు కాదు, అండగా నిలబడిన ప్రతి ఒక్కరూ వీరులే అని ఆయన అన్నారు. ఆ సమావేశం స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ ఏర్పాటుచేశారు. పాల్గొనాలనుకునే యువత ఖీఖీ కోడ్ స్కాన్ చేసి లేదా లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. పార్టీ అధికారిక సోషల్ మీడియా పోస్టలలో ఖీఖీ కోడ్ అందుబాటులో ఉంది. లైవ్ స్ట్రీమింగ్ కోసం యూట్యూబ్ లింక్: ఈ కార్యక్రమం జనసేన పార్టీకి రెట్టింపు బలాన్ని ఇస్తుందని, యువతను సమాజ సేవలోకి తీసుకువచ్చి భవిష్యత్ నాయకులను తయారు చేస్తుందని భావిస్తున్నారు.

# ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది



- ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్
- ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా
- యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం
- సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు
- ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్
- పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు - మిగతా3లో




## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

- సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగింది
- జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టాం
- దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# జగన్ కుట్రలను తిప్పి కొట్టాలి

- పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు మౌనంగా ఉంటే ఎలా?
- జగన్ కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వంపై జరుగుతున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచన
- మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా స్పందించాలని స్పష్టం
- జోగి రమేశ్ పై చట్టం తనపని తాను చేసుకుపోతుందన్న సీఎం
- విశాఖకు గూగుల్ రావడంపై చంద్రబాబుకు నేతల అభినందనలు



**అమరావతి**

కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.


జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి - మిగతా3లో



## బీజేపీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదు

- అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తాం
- వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతాం
- క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉంది
- నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



- "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది
- 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం
- కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు : కేంద్ర మంత్రి అమిత్ షా

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



- భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారింది
- కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడింది
- మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## కల్తీ మద్యం సూత్రధారులు, పాత్రధారులకు చుక్కలు చూపిస్తాం



- మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాది
- పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు
- రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనం

# ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా...



**విజయవాడ:** చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అది చెప్పడం కొంచం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్‌ను ఫ్యూచర్ లీడర్‌గా రెడీ చేస్తున్నారా..?ఏపీలో ఎన్నికలు కొత్త 'సన్‌రైజ్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్‌సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవితవ్యం ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబుతో ప్రత్యేక సమావేశాలు.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటాలు.. ట్వీట్‌లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ? ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించడానికేం ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే.. ! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్‌గా ఉన్నంత కాలం ఆయన నాయకత్వమే ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఈ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఈ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవితవ్యంపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు.. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్‌ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం? ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం? మరో సందర్భంలో ఆయన్ను పెనుగాలిగా అభివర్ణించారు. ఇప్పటికీ పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు.

కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్‌మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గుగూల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే అవకాశం లేదు. యోగాంధ్ర సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్‌లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి? ప్రత్యేకంగా లోకేష్‌ను మెన్షన్ చేశారు. దీనిని బట్టే ఆ ట్వీట్‌కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా? లోకేష్‌కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధానికున్న ప్రధానమైన కారణం ఏంటి. ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్‌ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేకత భావం ఉంది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితేనే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంద ఆ తర్వాత ఐదేళ్లకు పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంతు కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్‌ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతన్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా.,!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్‌పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు. ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్‌ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్‌కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్‌తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్లు స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

===========

# డ్రోన్ హబ్ గా కర్నూలు




**కర్నూలు :** కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో 300 ఎకరాల్లో ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ విమానశ్రయం, స్లై జోన్ ఉండటం కారణంగానే ప్రభుత్వం ఓర్వకల్లులో ఈ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే, అందరూ అనుకున్నట్లు ఇది కేవలం డ్రోన్ తయారీ కేంద్రం కాదు. ఇది డ్రోన్‌కు సంబంధించి అన్ని విషయాలకు సమగ్ర కేంద్రంగా నిలవనుంది. ఈ హబ్‌లోనే తయారు చేస్తారు. తయారు చేసిన డ్రోన్లను అన్ని విధాలా పరీక్షించే సదుపాయాలు కల్పిస్తారు. అంతే కాకుండా, వివిధ రకాల సాంకేతికతలను కలబోసి కొత్త తరం డ్రోన్ల తయారీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఈ డ్రోన్ హబ్‌లో ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు డ్రోన్ల మరమ్మతులు స్టేషన్స్ ఉంటాయి. ఇక డ్రోన్లకు అవసరమైన సర్టిఫికేషన్ (ధృవీకరణ) వంటి సదుపాయాలన్నీ ఇక్కడ లభిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందించడమే ఈ డ్రోన్ హబ్ ముఖ్య లక్ష్యం. కర్నూలులోని ఓర్వకల్లులో ఏర్పాటు చేసే డ్రోన్ హబ్‌కు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద కామన్ డ్రోన్ టెస్టింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది తయారయిన డ్రోన్ల నాణ్యతకు హామీకి, సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది. ఇక్కడ డ్రోన్లను తయారు చేయడమే కాదు. వీటిని ఆపరేట్ చేసే డ్రోన్ పైలట్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లను తయారు చేయడానికి శిక్షణా అకాడమీలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు నెలకొల్పుతారు. దీని ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఓర్వకల్లు ప్రాంతం కర్నూలు విమానాశ్రయం, జాతీయ రహదారులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, హైదరాబాద్-బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అనుకూలంగా ఉంటుంది. డ్రోన్ హబ్ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయి.

కర్నూలులో ఈ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డ్రోన్ పాలసీ ద్వారా సుమారు వేయి కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న ఐదేళ్లలో దాదాపు 3 వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా. అయితే, ఈ డ్రోన్ సిటీలో ఇప్పటికే డ్రోన్ రంగంలో మంచి పేరున్న సంస్థ గరుడ ఏరోస్పేస్ వంద కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. డ్రోన్ల తయారీ, మరమ్మతులకు సంబంధించిన డ్రోన్-యాజ్-ఎ-సర్వీస్ అందించే అనేక దేశీయ, విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. దీంతో అనేక దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ పెట్టుబడులను ఈ డ్రోన్ సిటీలో పెట్టేందుకు చర్చలు ప్రారంభించాయి.

పెరగనున్న ఉపాధి అవకాశాలు

డ్రోన్ హబ్ ద్వారా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 40 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసే నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 25 వేల మందికి డ్రోన్ పైలట్‌లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు.

## జగన్ కుట్రలను తిప్పి కొట్టాలి..

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని ఆయన నేతలకు ఉద్బోధించారు. ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం సూత్రధారులు, పాత్రధారులకు చుక్కలు చూపిస్తాం




**అమరావతి:** కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

## బీజేపీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదు

అమరావతి, అక్టోబర్ 18: బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం కరెక్ట్ కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థం.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని వ్యాఖ్యానించారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం. అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## మోపిదేవి దారెటు

**గుంటూరు :** మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజకీయంగా తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్ని నెలల నుంచి మోపిదేవి మాట కూడా వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా ఇప్పుడు ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూనే ఉన్నారు. మహా అయితే.. రానున్న కాలంలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందేమో కానీ.. టీడీపీ ప్రభుత్వంలో మోపిదేవి వెంకటరమణకు మంత్రి పదవి దక్కడం మాత్రం జరిగే పని కాదు. అందులోనూ రేపల్లెలో తన చిరకాల ప్రత్యర్థి అనగాని సత్యప్రసాద్ ఉన్నప్పుడు మోపిదేవిని బొట్టు పెట్టి పిలిచి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఎంతమాత్రం లేదు. ఇంతోటి దానికి ఎందుకు రాజీనామా చేసి పార్టీ మారారంటూ అనుచరులే ప్రశ్నిస్తున్నారు.. ఇక రేపల్లె నియోజకవర్గంలోనూ వేలు పెట్టే అవకాశం కూడా మోపిదేవి వెంకటరమణకు గాని, ఆయన అనుచరులకు గాని లేదు. అది అనగాని అడ్డా కావడంతో మోపిదేవి నామమాత్రపు నేతగానే మిగిలిపోయారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభకు రాజీనామా చేసి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని భావించారు. కొన్ని నెలల నుంచి మోపిదేవి వెంకటరమణ పదవి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకూ ఐదు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మూడు టీడీపీ, జనసేన, బీజేపీ చెరొక స్థానం తీసుకున్నా మోపిదేవి వెంకటరమణకు మాత్రం ఛాన్స్ రాలేదు. .. రానున్న ఖాళీల తర్వాత ఏదైనా మోపిదేవి వెంకటరమణకు ఛాన్స్ ఉంటే ఉండవచ్చు. కానీ ఎమ్మెల్సీకి మించి మోపిదేవి వెంకటరమణ ఎదగలేరన్నది వాస్తవం. ఎందుకంటే వైసీపీ నుంచి వచ్చిన నేత కావడంతో పాటు జగన్ కు జిగిరీ దోస్త్ కావడంతో చంద్రబాబు

# వైద్యవిద్యను పేద విద్యార్థులకు దూరం చేయడానికి చంద్రబాబు కుట్ర

**కూటమి కుట్రలకు చెక్ కోటి సంతకాల రచ్చబండ రణభేరి**

**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**

**రామాపురం మండలం బండపల్లె, కుమ్మరపల్లె గ్రామాల ప్రజలు , వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**





**రామాపురం అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను కార్పొరేట్ హస్తాలకు అప్పగించే కుట్రలో భాగంగా పనిచేస్తోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రామాపురం మండలం లోని బండపల్లె, కుమ్మరపల్లె గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పేరుతో ప్రజా ఆస్తులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వనరులు, భూములు, మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వానివే నని,లాభం మాత్రం ప్రైవేటుకు ఇదెక్కడి నీతినిబంధన? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పుడు బినామీల హస్తాల్లోకి జారే ప్రమాదంలో ఉన్నాయన్నారు. పిపిపి విధానం పేరుతో మెడికల్ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇది సాధారణ విద్యార్థులకు వైద్య విద్యను పూర్తిగా దూరం చేసే నిర్ణయంగా పేర్కొన్నారు.

**ఎన్నికల హామీలను మరచిన కూటమి ప్రభుత్వం**

ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతిని ఎప్పుడిస్తారు బాబూ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు. చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు... కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును ,ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.

**మహిళలకు నెలకు రూ1500 మాట ఇచ్చారు, చేతలో శూన్యం..**

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500/- ఇస్తామన్నారు. కానీ ఇప్పటికీ ఆ హామీ ఎక్కడా కనిపించదు. పత్రికల్లో లేదు, బడ్జెట్లలో లేదన్నారు. మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయమన్నారు.

**రైతుల కష్టాలను, బాధలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం...**

రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గల కూటమి ప్రభుత్వం రైతుల బాధలను, కష్టాలను పట్టించు కోవడం లేదన్నారు. ఎన్నికల హామీ మేరకు రైతు భరోసాను అందించడం లేదన్నారు. మొదటి ఏడాది రైతు భరోసాను ఎగుర కొట్టారన్నారు. టమాట, కర్భుజా, దోస తదితర ఏ పంటలకూ గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలను మూటకట్టుకుంటు న్నారన్నారు. జగన్ హయాంలో ఉచిత పంటల బీమా పథకంఅమలు లో ఉంటే ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. ఇప్పుడు రైతులు ప్రీమియాన్ని చెల్లించాల్సిన పరిస్థితులును తీసుకువచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఒక్క రామాపురం మండలానికే ఇన్ ఫుట్ సబ్సిడీల రూపంలో రూ 50 కోట్లు రైతులకు అందించామని ఆయన గుర్తుచేశారు. కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులు పూర్తయితే వెలిగల్లు వాటర్ ద్వారా రామాపురం మండలంలోని అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీరు అందించాలన్నదే తన కల అని అన్నారు.

**కూటమి పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులే...**

ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పచెప్పుచుండ డంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కలలు కన్న రోగులకు నాణ్యమైన ఉచితవైద్యం అందదేమోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులలో కంటి వెలుగు పథకం క్రింద ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ళద్దాల పంపిణీ కి కూటమి ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలును ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమ్మె చేస్తున్నారన్నారు. మొన్న ఎం ఎల్ హెచ్ పి లు సమ్మె చేశారన్నారు. వైద్యశాఖతో పాటు ఇతర శాఖలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూన్నా రన్నారు. విద్యుత్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారన్నారు. ఉద్యోగులకు రావాల్సిన డిఏ లును విడుదల చేయడం లేదన్నారు. సచివాలయ ఉద్యోగులు నిరసన బాట పట్టారన్నారు. వైఎస్ఆర్ సిపి హయాంలో ఒక్క రాయచోటి నియోజక వర్గంలో 20 వేల పక్కా గృహాలను మంజూరు, 95 జగనన్న కాలనీలను నిర్మింపచేసామని, ఈ కూటమి పాలనలో ఒక్క పక్కా గృహం కూడా మంజూరు కాలేద న్నారు.

**కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తోడుంటా**

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి భరోసా నిచ్చారు. జగన్ 2. లో కార్యకర్తలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.

**కోటి సంతకాలతో ప్రజల ప్రతిఘటన ఉద్యమానికి అపూర్వ స్పందన**

ఒక సంతకం, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తుందన్న నమ్మకంతో కోటి సంతకాల ఉద్యమానికి విశేష స్పందన లభిస్తోంది .అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత ఈ ఉద్యమంలో తమ భాగస్వామ్యాన్ని చాటుకుంటున్నారు. ఈ ఉద్యమం వైఎస్సార్‌సీపీదే కాదనిప్రజల గొంతుక అని ,మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కునేంతవరకు ఈ పోరాటం ఆగదని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**కార్యకర్తలు, నాయకులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగా మమేకం..**

రచ్చబండ కార్యక్రమాల సందర్భంగా గ్రామాల ప్రజలతోనూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోనూ శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయంగామమేకమయ్యారు. పేరుపేరునా పలకరిస్తూ, వారి అభిప్రాయాలను ఆప్యాయంగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రమణ,మాజీ సర్పంచ్ సదిపిరాళ్ళ రామ్ బసిరెడ్డి, నాయకులు అమరనాధ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, గొర్ల శంకర్ రెడ్డి, గొర్ల రాజశేఖర్ రెడ్డి, గొర్ల రాజీవ్ రెడ్డి, రాష్ట్ర యూత్ సూరం వెంకట సుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, వేంపల్లి భాషా,సహదేవ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి, జయరామ రెడ్డి, వై రాజారెడ్డి, మోహన్ రెడ్డి,కొండా రంగా రెడ్డి, రఘునాథ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భరత్ రెడ్డి,వేదాంత రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,బసయ్య,రెడ్డయ, లక్ష్మయ్య, బాదుల్లా, చెంచిరెడ్డి, షఫీ, జనార్ధన్ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి , చలామారెడ్డి ,కోటిరెడ్డి, యాదవ్ జయరామ,చెల్లు కిట్టయ్య ,రెడ్డయ్య, చంద్ర, హుస్సేన్ బాషా, జమాల్, జాఫర్,మస్తాన్, సన,నూర్ తదితరులు పాల్గొన్నారు.


## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్ఎస్ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు.. వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు



ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతాను జయప్రదం చేయండి

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో కార్పొరేట్ ప్రైవేట వ్యక్తులకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి

మూతబడ్డ 4,500 ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పున ప్రారంభించాలి

ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలలో భాగంగా జీవో నెంబర్ 107 108 77 జీవోలను రద్దు చేయాలి

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనా బోధనేతర పోస్టులు భర్తీ చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో గోడ పత్రికలు విడుదల

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు



**రాయచోటి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని ఈరోజు రాయచోటి పట్టణంలో గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు గతంలో 4,500 పాఠశాలలు మూతపడ్డాయి వాటిని వెంటనే పును ప్రారంభించాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీనీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి .ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ , కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను నియోజకవర్గం లో ఒక్క డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ తన కుమార్ రఘుపతి రెడ్డి కుమార్ వంశీ ఆశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వసంత పాలనలో మైలవరం నియోజవర్గ ప్రజలు సుభిక్షంగా ఉన్నారు.

లంక లితీష్ కితాబు!



**జి.కొండూరు:( అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ శనివారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ.... శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాలనలో... నియోజవర్గ ప్రజలు సుఖంగా ఉన్నారన్నారు.ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ... ఆయన గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా, ఒక శాసనసభ్యుడిగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేశారన్నారు. ఆనాడు కూడా అన్ని వర్గాలను కలుపుకొని పోయి, నియోజకవర్గ అభివృద్ధి తోడ్పాటుకు అందించారన్నారు. అలాగే రాజకీయ పరిస్థితుల రీత్యా... తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన సమయంలో కూడా మైలవరం నియోజకవర్గ ప్రజలు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెంటే నియోజవర్గ ప్రజలు నిలిచారన్నారు. అందుకే నియోజవర్గ ప్రజలు 43 వేల మెజార్టీని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు అందించారన్నారు. నేడు కొంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎమ్మెల్యే వసంతపై అవాకులు...చవాకులు పేల్చుతూ ఉండడం సబబు కాదన్నారు. ఎమ్మెల్యే వసంత రాజకీయాల్లోకి డబ్బులు సంపాదించడానికి రాలేదని, ఆయన రాజకీయాల్లో లేనప్పుడే... వారి కుటుంబం ఆర్థిక స్తోమత కలిగి వసంత రియాల్టర్ గా, కోట్ల రూపాయలను సంపాదించారని, ఆ విషయం ప్రతిపక్ష నాయకులు గమనించాలన్నారు. నేడు కల్తీ మద్యం విషయంలో.... జోగి రమేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పై రాజకీయ బురద చల్లుతూ, అలాగే ఇటువైపు పోసాని కోటేశ్వరరావు పై ఆరోపణలు చేస్తూ, జోగి రమేష్ తెలుగుదేశం పార్టీని అప్రతిష్ట పాలు చేయడానికి జోగి ప్రయత్నిస్తున్నాడని, కానీ నియోజవర్గ ప్రజలకు కల్తీ మద్యం విషయంలో... జోగి రమేష్ ప్రధాన సూత్రధారుడని, ప్రజలకు అర్థమైందని లంక లితీష్ తెలిపారు. ఏది...ఏమైనా ఈ దీపావళి పండుగ సందర్భంగా... అన్ని వర్గాల ప్రజలకు... వారి జీవితాలలో చీకట్లు పోయి, చిచ్చరబుడ్డి... కాకర కొవ్వొత్తి... మతాబు లాగా వారి జీవితాల్లో వెలుగులు విరజిల్లాలని, అలాగే మైలవరం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లంక లితీష్ తెలిపారు.

# రోడ్డు భద్రతే - ప్రాణ భద్రత





నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు

**రాయచోటి, అక్టోబరు 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే వాహనదారులు తప్పనిసరిగా నియమాలను పాటించాలని అన్నమయ్య జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు, శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అధికారులు వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ లేకపోతే ప్రాణాలకే ప్రమాదం. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటారు. వేగంగా, అతిగా లోడ్ చేసి (ఓవర్లోడ్) వాహనాలు నడపడం ప్రమాదకరం. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. డ్రంకన్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని, పోలీస్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

## మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డిని పరామర్శించిన టిడిపి యువనాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం మండలం, హసనాపురం గ్రామం, ఎర్రంగివాండ్లపల్లెలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మరియు మాజీ జడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పిన నియోజకవర్గ టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో)** రాజంపేట - రాయచోటి రహదారి మార్గంలో కూచువారిపల్లి పాల కేంద్రం వద్ద ఇద్దరు విద్యార్థులు బైక్ పై వస్తూ స్థంబాన్ని ఢీకొని ఒక విద్యార్థి మృతి చెందాడు. మరొక విద్యార్థి కి గాయాలు మృతుడు నంద్యాల (జిల్లా) కోవెలకుంట్ల కు చెందిన మహేంద్ర గా గుర్తించారు బోయినపల్లి అన్నమాచార్య కళాశాల లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థులు ఉదయం కళాశాల నుంచి బాలరాజు పల్లె బ్రిడ్జి వద్దకు ఫోటోలు చిత్రీకరణ కోసం వెళ్లి వస్తూ ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## పర్యావరణ అనుకూల దీపావళి పై పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పర్యావరణ అనుకూల దీపావళి పై పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని, దీపావళి పండుగ సందర్భంగా ఇష్టమైన వారికి ఇచ్చే కానుకలు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొంకాపల్లి జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ప్రతినిధి** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా, కొంకాపల్లి జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్లో స్వచ్ఛత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో సాగే విధంగా ఏర్పాటు చేయబడింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మునిసిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ పాల్గొన్నారు. వీరు కలిసి మొక్కలు నాటారు మరియు స్వచ్ఛతకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు.జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్ విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించి, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రజా రవాణా వాహనాలను వినియోగించడానికి, విరివిరుగా మొక్కలు నాటడానికి, సోలార్ విద్యుత్ను వినియోగించడానికి కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ గాలి మరియు పచ్చదనం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న చలపతిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**గాలివీడు అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం కు చెందిన ఎస్. చలపతి అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ "శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు మంత్రిగారి క్యాంప్ కార్యాలయం నందు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో మొక్కలు నాటి సైకిల్ ర్యాలీలో పాల్గొన్న దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు





**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ గ్రామపంచాయతీ ఆవరణలో " స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహణకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు.

ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం. ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాల్సి ఉంది ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ అల్లారుదిన్నె మల్లయ్య, పల్లె దొడ్డి రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్ మండల కూటమి నాయకులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# పత్తికొండ మాజీ మహిళా ఎమ్మెల్యే పై దాడి చేయడం సిగ్గుచేటు





**దాడిని తీవ్రంగా ఖండించిన మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు**

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వానికి సవాలు విసిరిన మండల వైసీపీ నాయకులు**

**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ మాజీ మహిళ ఎమ్మెల్యే, ప్రస్తుత పత్తికొండ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కంగాటి శ్రీదేవి వాహనాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేయడం చాలా సిగ్గుచేటని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురంహనుమంతు, వైసీపీ మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాసం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి శ్రేణులు ముమ్మరంగా ప్రారంభించారు. ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రస్తుత పత్తికొండ వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి క్రిష్ణగిరి మండలం లోని అలంకొండ, కోవెలకొండ, చిట్యాల గ్రామాల యందు పోలీసుల అనుమతితో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం రోజున చిట్యాల గ్రామం నందు సాయంత్రం టిడిపి నాయకుడైన నక్క నాగరాజు వారి అనుచరులు మాజీ ఎమ్మెల్యే,ఎంపీపీ వెంకట్రామిరెడ్డి వాహనాలపై రాళ్లతో దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేయడం సరికాదని వారు తీవ్రంగా ఖండించారు.గత వైసిపి ప్రభుత్వం లో వైఎస్సార్సీపీ శ్రేణులు టిడిపి వారిపై ఎటువంటి దాడులను చేయలేదని వారు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు వైయస్సార్సిపి శ్రేణులు ఎటువంటి దాడులకు పాల్పడలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను పక్కాగా నెరవేర్చాలని వారు తెలియజేశారు.50 సంవత్సరాలు పైబడిన బీసీలకు పింఛను, నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి,18%-%60 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సిపి శ్రేణులపై ఇటువంటి దాడులను పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎండి హుస్సేన్, రాతన మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున, ఎంపీటీసీ ఎర్ర నాగప్ప,మాజీ జడ్పిటిసి నారాయణ నాయక్, నునుసరాల సర్పంచ్ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ చాంద్బాషా, మారెళ్ళ సుధాకర్ రెడ్డి, లింగన్న, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ ముక్కల గిడ్డయ్య,బూత్ కమిటీ మెంబర్ రామలింగాయపల్లి హనుమంత్ రెడ్డి,చెన్నంపల్లి సుంకన్న తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రుల పై చర్యలు తీసుకొని డాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్

**బద్వేల్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలో అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ప్రైవేటు హాస్పిటల్లో నడుపుతున్నారని అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ హాస్పిటలు నడుపుతున్నారని జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి కేవలం 10 హాస్పిటలలకి మాత్రమే అనుమతులు ఉన్నాయని, మిగతా ఏ ఒక్క హాస్పిటల్ కి కూడా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పిటలలో ల్యాబ్ టెస్టులకు సంబంధించి ఏ టెస్టుకు ఎంత డబ్బులు తీసుకుంటున్నారో నోటీస్ బోర్డులు పెట్టాల్సి ఉన్న ఏ ఒక్క హాస్పిటల్లో కూడా పెట్టడం లేదని టెస్టులకు ఇష్టానుసారంగా పేషెంట్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా హాస్పిటల్లో ఓపి 200/- తీసుకుంటూ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి రావాలంటేనే భయపడేలా ప్రైవేట్ హాస్పిటలలయాజమాన్యం మందుల పేరుతో, టెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. హాస్పిటల్ కి వచ్చే పేషంట్ల పట్ల సిబ్బంది గౌరవంగా నడుచుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతూ పేషెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలో కేవలం 10 ప్రైవేటు హాస్పిటల్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు కు మాత్రమే అనుమతులు ఉన్నాయని మిగతా అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్, ల్యాబ్లు, మెడికల్ స్టోర్లపై జిల్లా వైద్యశాఖ అధికారులు మరియు డ్రగ్ కంట్రోల్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని హాస్పిటల్ లను మెడికల్ స్టోర్ లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అనుమతులు లేని ప్రైవేట్ హాస్పిటల్ల పైన సోమవారం కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు రామకృష్ణ, బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ లు పాల్గొన్నారు.




# తుగ్గలి కస్తూర్బా స్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం మీద అవగాహన కార్యక్రమం

ఎస్ ఓ వి షాహినా

ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా త్రివేణి

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం మీద అవగాహన కార్యక్రమం తుగ్గలి మండలంలోని కస్తూర్బా స్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం మీద అవగాహన కల్పిస్తూ అమ్మాయిలు ఏ విధంగా తమను తాము రక్షించుకోవాలి ఎటువంటి ఆహారాలు తినాలి ఈ వయసులో వచ్చే రక్తహీనతను ఏ విధంగా ఎదుర్కోవాలి ఏ విధంగా చదువుకోవాలి పై చదువులు ఎలా చదివి తమ కాళ్ళ మీద తమ ఏ విధంగా నిలబడాలి అన్న విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది అలాగే పిల్లలతో అక్కడే మ్యూజికల్ చైర్స్ ఆడిపించి బహుమతులను కూడా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్ ఓ వి షాహినా మేడం వారి స్టాఫ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబికా త్రివేణి మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగినది



## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ మోపూరు వెంకటరమణ



**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని డాక్టర్లు మరియు ఆసుపత్రి డైరెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మొక్కలు నాటారు. ooooooo ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ మోపురి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో వీలైనన్ని మొక్కలను తప్పనిసరిగా నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సూపర్డెంట్ జోష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర



**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** దువ్వూరు ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, అలాగే కడప జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ శ్రీధర్ చెరుకూరి. ఈ సందర్భంగా మండల అధికారులు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికినారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ ఆఫీస్ నుండి దువ్వూరు పట్టణం మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చెయ్యటం జరిగింది. ఒక చెట్టు – ఒక జీవితం అనే నినాదంతో పచ్చదనం, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకి మరియు విద్యార్థులకు వివరించటం జరిగింది.

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి జాబ్ ఛార్ట్

7 అంశాలతో పనుల అప్పగింత




**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ పనులు వారికి అప్పగిస్తూ వివిధ శాఖలు ఆదేశాలు జారీ చేస్తున్నాయంటూ ఆయా సంఘాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి నిర్దిష్ట మైన జాబ్ ఛార్ట్ ను విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన సాధారణ జాబ్ ఛార్ట్ గ్రామ, వార్డుస్థాయి అభివృద్ధి ప్రణాళికల పనులన్నింటిలో పాల్గొనాలి ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు ఆయా పథకాల విస్తరణ కార్యక్రమాల్లో పాల్గొనాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారి పరిధిలోని పౌరుల సమాచారాన్ని సేకరించాలి. ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ సేవలు, సంక్షేమ పథకాలను వారి ఇళ్ల వద్దే అందించాలి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారానికి నిరంతర అనుశీలన చేపట్టాలి. విపత్తు సమయాల్లో అత్యవసర విధులు నిర్వర్తించాలి. ప్రభుత్వం సమయానుసారం జారీ చేసే ఆదేశాలకు అనుగుణంగా వారికి అప్పగించే ఏ పనులైనా నిర్వర్తించాలి. ప్రభుత్వం నిర్ణయించిన పరీక్షలకు అర్హత సాధించాలి. ఈ జాబ్ ఛార్ట్ అమలు బాధ్యతను జిల్లా కలెక్టర్లు లేదా నియామక అధికారులు తీసుకోవాలి. ఈ విధులను అమలుచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.

## రెడ్ బుక్ ఫలితమే డిజిటల్ బుక్




కుక్కునూరు, ప్రజా జ్యోతి,అక్టోబర్ 18 : టిడిపి పార్టీ వల్ల అన్యాయానికి గురైన ప్రతి వైసీపీ నాయకులకు, కార్యకర్తకు అండగా నిలిచేందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించరని మండల వైసీపీ కన్వీనర్ తాండ్ర రాజేష్ అన్నారు. కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ను కార్యకర్తలకు వివరించారు.ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పనిచేస్తుందని,ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్ లో ఫోటోలు,ఆధారాలు కూడా అప్లోడ్ చేయవచ్చని, రెండవదిగా ఐ.వి.ఆర్.ఎస్ నెంబర్ 040-49171718 ద్వారా కూడా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అన్యాయానికి గురైన కుక్కునూరు మండల నాయకులూ కార్యకర్తలు డిజిటల్ బుక్ ను వినియోగించుకోవాలని రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ.2 గాడిద రామచంద్ర, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మల్లేలా చంటి నాయుడు, కుక్కునూరు మండల ఉప అధ్యక్షులు రాయి సత్యనారాయణ, నాయకులూ కుచర్లపాటి కృష్ణమ్ రాజు, చిన్న నర్సింహారాజు,భూపాతి రంగరాజు,చిలకాల రమేష్, పెద్దిపల్లి రామయ్య,సాయిలి ఏసు,పాములా లక్ష్మణ్, రమాదేవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై ట్రంప్ సుంకాల యుద్ధం పుస్తకాన్ని ఆవిష్కరించిన సిపిఎం నాయకులు

**ట్రంప్ సుంకాలపై నిరంతర పోరాటం నిర్వహిస్తాం.**
**సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను**



**బద్వేల్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) బద్వేలు పట్టణ కార్యాలయం నందు భారత దేశాన్ని బెదిరించేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామని 'భారత్‌పై ట్రంప్ సుంకాల యుద్ధం' అనే పుస్తకాన్ని సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ భారతదేశ ఉత్పత్తులపై అమెరికా 50శాతం పన్ను విధిస్తూ ఏకపక్షంగా ప్రకటించడం దారుణమన్నారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నామని అదనంగా మరో 25శాతం పన్ను విధించడం దేశ సార్వభౌమత్వానికి గొడ్డలిపెట్టు వంటిదని,తమ ప్రజలకు అవసరమైన వాటిని ఏ దేశం నుంచి దిగుమతి చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు ప్రతి దేశానికి ఉందన్నారు. దీనికి భిన్నంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశం ఎక్కడ, ఏం కొనాలో బెదిరించి, లొంగదీసుకునే స్థితికి చేరుకోవడం గర్హనీయ మన్నారు. దీనికి ధీటుగా జవాబివ్వడంలో కేంద్రం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేకపోవడం శోచనీయమని, ప్రపంచంలోని అనేక చిన్న చిన్న దేశాలు చూపిన ధైర్యాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం చూపలేదని, అమెరికాకు అణిగిమణిగి ఉండేలా అవమానకరంగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు అమెరికా సుంకాలను ప్రతిఘటించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సుంకాల పెంపు వల్ల రాష్ట్రంలో ఆక్వా, ఆభరణాలు, ఆటోమొబైల్స్ తయారీ రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, లక్షలమంది ఉపాధి కోల్పోతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్1బి వీసాలపై విధించిన ఆంక్షలు సైతం మరింత భయపెట్టేలా ఉన్నాయని, ఉన్నత చదువుల అనంతరం ఉపాధి కోసం అమెరికా వెళ్లాలనుకునే వారికి ఇవి తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో అంతా తెలుగువారే ఉన్నారని రాష్ట్ర యువతకు పదేపదే చెప్పే ముఖ్యమంత్రి, హెచ్1బి వీసాలపై విధించిన ఆంక్షలపై మాత్రం నోరుమెదపడం లేదని విమర్శించారు. భారతీయ సినీ రంగంపై కూడా అమెరికా 100శాతం పన్ను విధించిన దీనిపై కూడా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గట్టిగా మాట్లాడే స్థితిలో లేవని విమర్శించారు. అమెరికా ఎగుమతి చేసుకుంటున్న వాటిపై పన్ను ఎత్తివేయాలని భారతదేశంపై ఒత్తిడి తేవడం ఇంకా ప్రమాదకరమన్నారు. ఇదే కనుక జరిగితే రాష్ట్రంలో మొక్కజొన్న, పాడి, వ్యవసాయ ఉత్పత్తులు చేసే రైతులందరికీ తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసిపి కనీసం ఉలుకుపలుకూ లేకుండా ఉండడం సరికాదన్నారు. బిజెపి అడగకుండానే మద్దతిచ్చే జగన్ ఈ విషయంలోనైనా స్పందించాలని డిమాండ్ చేశారు.,ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, ఎస్కే మస్తాన్ షరీఫ్ పీ మోక్షమ్మ సుబ్బరాయుడు ఎస్ రాయప్ప కే శివ పట్టణ నాయకులు మూరా ప్రసాద్ రాజగోపాల్ గంప సుబ్బరాయుడు భాష తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

**మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు**





**జి.కొండూరు:( అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాలు ప్రకారం...మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయాన్ని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరావు,మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరావు (నాని), గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్,తదితరులతో కలిసి శనివారం ఎల్ ఒసిలను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా నే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడతూ... ..వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు వరంలా మారాయని పనిచేసే ప్రభుత్వానికి ఎప్పుడు అండగా ఉండాలని మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు తెలిపారు.అలాగే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే వారు, మృత్యువాత పడిన నిరుపేద కుటుంబాలకు అనేక రూపాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులను మంజూరు చేస్తున్నారని అయన తెలిపారు.అలాగే జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన బుస్సు రమాదేవి వెలగలేరు గ్రామానికి చెందిన సరిపల్లి అరుణ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకొనగా, తమ వైద్య చికిత్సలకు సంబంధించి ఆర్థిక సాయం మంజూరు చేయాలని ఎమ్మెల్యే వసంత దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెంటనే స్పందించి, సత్వరమే ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థికసాయం మంజూరు చేయించారన్నారు. అలాగే కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన బుస్సు రమాదేవికి రూ.86,431 లు, వెలగలేరు గ్రామానికి చెందిన సరిపల్లి అరుణ కి రూ.41,112 ల సాయం చెక్కు రూపంలో మంజూరు కాగా,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను కూడా వారికి అందజేశారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్,చెర్వ్యా మాధవరం పాక్స్ అధ్యక్షులు రేపాని శ్రీనివాసరావు,వెలగలేరు పాక్స్ అధ్యక్షులు మంచినేని రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**రూ.13 వేల లంచం పుచ్చుకుంటూ అడ్డంగా బుక్...**
**బిల్లు ఫైలు క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్...**
**వల పన్ని ఏఈని పట్టుకున్న ఏసీబీ అధికారులు..**



**ప్రజా జ్యోతి తుగ్గలి** దీపావళికి ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి. వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం లో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుసిఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు గా ప చేస్తున్న ఏఈ నరేష్ రూ 13 వేల లంచం పుచ్చుకుంటూ ఏసీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ .రోడ్డు వర్క్ చేసి ఏడాదై గా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసర తత్సరం చేస్తూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం, ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు.అనంతరం పట్టుబడిన అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్ను లో వణుకు మొదలయ్యింది.లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి సోమన్న హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచ డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం కావాలి



**ఆళ్లగడ్డ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా. ఆళ్లగడ్డ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ శనివారం రోజున జనసేన కార్యాలయంలో మాట్లాడుతూ. రాజకీయ వ్యవస్థలో యువత భాగస్వామ్యం పెంచేందుకు సేనతో సేనాని అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత.పవన్ కళ్యాణ్ చేపట్టడం జరిగిందని. దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ను సోషల్ మీడియా ద్వారా తెలిపారని రాజకీయ వ్యవస్థలో నవతరం, యువతను భాగస్వామ్యం చేసేందుకు, సమాజంలో మార్పు కోరుకునే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలను సొంత ఊరికి అందించే అవకాశం కల్పించేందుకు అధినేత సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం అంటూ జనసేన పార్టీ వినూత్న కార్యక్రమం నిర్వహిస్తోందని ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతీ, యువకులు వారికి నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశం ఉంటుందని కావున జనసేన కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉండాలని మాబు హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, సజ్జల నాగేంద్ర, డాల్ రత్నమయ్య, దూదేకుల బాబు, హుస్సేన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది...

**ఆలూరు బుసినే విరుపాక్షి గారు**



**ప్రజా జ్యోతి ఆలూరు** ఒక మాజీ ఎమ్మెల్యే మహిళా పై దాడికి దిగితే.సామాన్యులకు ఈ ప్రభుత్వం రక్షణ ఎక్కడ ఉందన్నారు... నిన్నటి రోజున పత్తికొండ నియోజకవర్గంలోని కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గారు ప్రభుత్వం అనుసరిస్తున్న మెడికల్ కాలేజిలు ప్రవేటికరణకు కోటి సంతకాలు సేకరణ లో ఆ గ్రామంలో వెళ్తున్న తరుణంలో టీడీపీ అలరి మూకలు ఆమె పైకి దాడికి దిగి ఎంపీపీ కారు అద్దాలు ధ్వసం చేయడం చాలా దారుణం.రోజు రోజుకు రెడ్ బుక్ అరాచకాలు పెట్రేగి పోతున్నాయి. ఇలాంటి అరాచకాలు ఇలాగే కొనసాగుతూనే ఉంటే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఉంటుంది.. తెలిపారు.... పరిపాలన చేయండి అంటే ఈ కూటమి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తున్నారు అని తెలియజేశారు..

## సెల్ ఫోన్ అత్యధిక వినియోగం మంచిది కాదు..

**మాట్లాడుతున్న సూపర్వైజర్ సుశీల.**




**చాగలమర్రి,అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి న్యూస్ )** సెల్ ఫోన్ అత్యధిక వినియోగం మంచిది కాదని చాగలమర్రి ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం గురుకుల పాఠశాల కళాశాలలో బాలికలకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. సైబర్ క్రైమ్, లింగ వివక్ష హైపర్ అంశాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 2025 నూతన ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ......



**చాగలమర్రి , అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన చాగలమరి మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ చేసినట్టు పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి అనురాధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య , సుబ్బరాయుడు , సుధాకర్ గుప్త , కాత్యాయని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి , ఆంజనేయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ నాయకులు నారాయణమూర్తి , రవి ప్రకాష్ రెడ్డి , మహబూబ్ బాషా , సుబ్రహ్మణ్యం , సురేష్ బాబు , దాదా పీరు , షరీఫ్ , షాకీర్ , రామ కృష్ణ , శివరామచంద్రన్ , దస్తగిరి , శివరామకృష్ణ, నర్సిరెడ్డి, జైలాబుద్ధిన్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాసులు , మహేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా దుకాణాలను తనిఖీ చేస్తున్న అగ్నిమాపక దళ అధికారి



**ఆళ్లగడ్డ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణ శివారులోని హెూల్ సేల్ బాణాసంచా దుకాణాలను దీపావళి పండుగ సందర్భంగా అగ్నిమాపక దళ అధికారి భీముడు నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణంలోని స్టాక్ నిలువలను ఆయన పరిశీలించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను అతిక్రమించి టపాకాయలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఫైర్ ఆఫీసర్ భీముడు నాయక్ హెచ్చరించారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశానికి హాజరైన కోనేరు


**నందవరం అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):**మండల కేంద్రం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం లో జరిగిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశ కార్యక్రమానికి ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల బేధం లేకుండా హిందూ సమాజం కోసం అందరం పనిచేయాలని మన ఐక్యత క్రమశిక్షణతో కూడుకున్నదిగా ఉండాలని తెలిపారు. ప్రతి రోజు హిందూ యువకులు గ్రామ గ్రామాన సమావేశం అవుతూ గ్రామంలో హిందు సంఘటితమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యకర్తలు ఇటీవల ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జనం సందర్భంగా సిఐ శ్రీనివాసులు నిమజ్జనం నిర్వాహకులను బూటు కాళ్లతో తన్నడం పై ఇంతవరకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తపరచగా ఇది కేవలం ఒక రాజకీయ అండతో జరుగుతున్న పని అని సిఐ శ్రీనివాసులు పై చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదని చట్టపరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నామని ఇటువంటి దుశ్చర్యలు హిందువులపై మరోసారి జరిగే అవకాశం లేకుండా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. హిందువులు సంఘటితం లేని



కారణంగానే ఇటువంటి దౌర్జన్య సంఘటనలు అధికారులు చేయగలుగుతున్నారని అందుకు రాజకీయ నాయకులు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేంద్రరెడ్డి, మంత్రాలయం ప్రఖండ అధ్యక్షులు శ్రీ వర్ధన్ గౌడ్, ప్రఖండ జగదీష్, ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు, కంద కార్యదర్శి జిముకల రవికుమార్, కంద గోరక్ష తోట రమేష్, ఉపాధ్యక్షులు చుక్క వీరేష్, సహకార దర్శి జిముకుల గణేష్, బజరంగ్ దళ్ వినోద్, పవన్ కుమార్, దొడ్డి హేమంత్, గురజాల హనుమంతు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు





కాకినాడ ఎంపీ,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, వేలాదిగా అభిమానులు తరలివచ్చారు.

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు, తుని, కాకినాడ, కాకినాడ రూరల్, మండపేట, అమలాపురం ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, పంతం నానాజీ, అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ, తుమ్మలపల్లి రమేష్, తదితరులు హాజరై ఎమ్మెల్యే నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం నుంచి దాదాపు 15 వేల మంది నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, అడపా భరత్, జీను మణిబాబు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్లా అర్జున సారథి, పుష్కర, ఏలేరు, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్లు అడబాల భాస్కరరావు, బస్వా చిన్నబాబు, ఉంగరాల రాము, ఉండవిల్లి వీర్రాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నియోజకవర్గ మండలాల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హొసూరులో ఘనంగా ధనవంతరి జయంతి

నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి. నాయి బ్రాహ్మణ నంద యువసేన రాష్ట్ర కోశాధికారి యం. రవిచంద్ర

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో నాయి బ్రాహ్మణ నందా యువసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి బాబ్జి నంద ఆదేశాల మేరకు ఘనంగా భగవాన్ ధన్వంతరి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమం హొసూరు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాముడు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ నందా యువసేన రాష్ట్ర కోశాధికారి యం. రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులు గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్షతకు గురి అవుతున్నారని కుల వివక్షతను నిర్మూలించాలంటే నాయి బ్రాహ్మణులు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వార్డు మెంబర్లగా ఎంపీటీసీలుగా సర్పంచ్లుగా పోటీచేయాలని ఆయన అన్నారు. నాయి బ్రాహ్మణులకు ధనవంతురి భగవానుడు కులదైవమని వైద్య వృత్తి నాయి



బ్రాహ్మణులకు భగవాన్ ధనవంత్రి వల్లనే సంక్రమించిందని నేటికీ నాయి బ్రాహ్మణులు వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హొసూరు నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, రాముడు, జై రాముడు, రంగప్ప, కిరణ్, వీరాంజనేయులు, హరికృష్ణ, నారాయణస్వామి, వీరాంజి, లక్ష్మీదేవి, రాధిక, రంగమ్మ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంకల్పంతో చెత్తరహిత ఆత్మకూరు సాధనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

**అక్టోబర్ 18 : నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )**శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీని ప్రారంభించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈ వారం క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) థీమ్ తో కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఆత్మకూరులో ఉన్న డంపింగ్ యార్డ్ ను పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలోనే ఐదు ఎకరాల స్థలంలో నూతనంగా డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణ ప్రజలందరూ కూడా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాల్లో భాగస్వాములై, మన నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకునేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, డిటిసి చందర్, ఆర్డిఓ పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తాసిల్దార్ పద్మజ, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి:

ఆర్ ఏ వి ఎఫ్



**నందవరం అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నందవరం తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ నందవరం మండల పరిధిలో ఉన్న సరస్వతి రెయిన్బో జీనియస్ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ లోనే బుక్స్ బట్టలు షూస్ అమ్ముతూ వ్యాపార సముదాయంగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే అడ్మిషన్ ఫీజు పేరుతో సైతం అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు చెట్ల కింద చదువులు బోధిస్తూ కనీస మౌలిక వసతుల ప్రమాణాలు కూడా పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహిస్తున్నారని వారు అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి పాఠశాలలను సీజ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ

ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి వేడుకలకి హాజరైన వెన్నా శివ



**కాకినాడ జిల్లా అక్టోబర్ 18(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా జగ్గంపేటలో పరిణయ ఫంక్షన్ హాల్లో జరిగిన జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ)హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా వెన్నా శివ తన అనుచర గణంతో హాజరై భారీ గజమాల వేసి,దుస్సాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంపూర్ణ ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,గ్రంధి చక్రి,మచ్చా రాజు,జ్యోతుల శివశంకర్,గాబు శివ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ముదునూరి మురళీ కృష్ణంరాజు



**కాకినాడ జిల్లా అక్టోబర్ 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలికుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు పలు కుటుంబాలను పరామర్శించారు. జగ్గంపేట మండలం రామవరంలో ఇటీవల అడబాల ముసలయ్య (చంటి) మృతి చెందడంతో వారి కుమారుడు అడబాల వెంకటేశ్వరరావుని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో సీనియర్ నాయకుడు సింగిలిదేవి అప్పారావు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుమారుడు రాంబాబుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,ఎంపీటీసీ సీంద్రిపు భాస్కర్,జువ్వల దొరబాబు,కోలా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## సేవ,సహాయం,సహకారం తో ప్రజల మనసులు తాకుతూ ముందుకు సాగుతున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్..

నవ వధువుకు పదివేల రూపాయల పెళ్ళికానుక అందజేత..!



**ఉదయగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రం లోని కోళ్ల వీధికి చెందిన షేక్ జానీ భాషా శ్రీమతి దిల్ షాద్ దంపతుల కుమార్తె వివాహ సందర్భాన్ని పురస్కరించుకొని, ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున 10 వేల రూపాయలను పెళ్లి కానుకగా స్థానిక నాయకుల ద్వారా పెళ్లికుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నూతన వధూవరులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలుపుతూ, వారి జీవితాలు ఆనందం, ఐశ్వర్యం, పరస్పర ప్రేమతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అంతేకాక, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మరియు అవసరమైన కుటుంబాలకు విద్య, వైద్యం, వివాహ సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా అందజేయబడుతున్నాయని తెలిపారు. సామాజిక సేవ పట్ల భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాసులు, స్థానిక నాయకులు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు.

# జీఎస్టీ వెసులుబాటుతో ప్రజలకు భారీ ఊరట

**అక్టోబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**భారీగా తగ్గిన ధరలు... నిత్యావసర సరుకులపై రూ. 2వేల వరకు ఆదా వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రయోజనకరం ఆత్మకూరులో జీఎస్టీ ర్యాలీ, అవగాహన సదస్సుకు విశేష స్పందన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించిన జీఎస్టీ వెసులుబాటు వలన తగ్గిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట కలిగిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శనివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో జీఎస్టి సంస్కరణల వలన కలిగిన ప్రయోజనాలు ప్రజలకు వివరించేందుకు జీఎస్టీ, రవాణా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గతంలో జీఎస్టీ ప్రవేశపెట్టేముందు అధ్యయనం చేసేందుకు ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్రంలోని పలువురు ఆర్థిక శాఖ మంత్రులతో తాను కూడా పలు దేశాల్లో పర్యటించినట్లు మంత్రి ఆనం గుర్తు చేశారు. అక్కడ జీఎస్టీ అమలు తీరును పరిశీలించిన అనంతరం మనదేశంలో జీఎస్టిని ప్రవేశపెట్టినట్లు ఆనం చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీఎస్టి 2.0 తో అన్ని వర్గాలకు మేలు చేకూరిందన్నారు. ప్రతి కుటుంబానికి సుమారు 2వేల రూపాయల వరకు ఆదా అవుతుందని వివరించారు. ప్రభుత్వాలు చేసిన మంచిని ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే నిత్యావసర సరుకులు, బ్రష్ లు, సబ్బులు, కొబ్బరి నూనె కొన్ని నిత్యవసర సామాగ్రిపై 18 శాతం ఉన్న జీఎస్టీ ని కేవలం ఐదు శాతానికి తగ్గించడంతో ఈ ధరలను కూడా బాగా తగ్గినట్లు చెప్పారు. ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ డయాబెటిక్ మందులపై జీఎస్టీని పూర్తిగా తొలగించినట్లు వివరించారు. అత్యవసర పరిస్థితుల వినియోగించే మందులపై జీఎస్టీ ని ఐదు శాతం ప్రకటించినట్లు చెప్పారు. రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లు,




ట్రాక్టర్ పరికరాలపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించినట్లు చెప్పారు. ఏసీలు, టీవీలు, ఫ్రిజ్లు మొదలైన వస్తువులపై కూడా జీఎస్టీ బాగా తగ్గి ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. ప్రధానంగా రవాణా రంగంలో జీఎస్టీ సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్క వాహనంపై ఎనిమిది వేల నుంచి రెండు లక్షల వరకు తగ్గినట్లు చెప్పారు. స్కూటర్లు, బైక్లు, కార్లు ధరలు బాగా తగ్గినట్లు చెప్పారు. ప్రతి ఇంటికి కూడా జీఎస్టీ ఫలాలు అందేలా, జీఎస్టి వలన కలిగే మంచిని వివరించేలా తమ ప్రభుత్వం, నాయకులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జీఎస్టీ ఫలాలను ప్రతి ఒక్కరికి అందించి, ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుత జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ చందర్ జీఎస్టి ప్రయోజనాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ట్రాక్టర్, స్కూటర్ షోరూమ్ లను సందర్శించిన మంత్రి ఆత్మకూరు పట్టణంలోని ట్రాక్టర్లు, స్కూటర్ షోరూమ్ లను మంత్రి ఆనం సందర్శించారు. జీఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన వాహనాల వివరాలను షో రూమ్ యజమానులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులతో మాట్లాడి జీఎస్టి వల్ల కలిగే మేలును వివరించారు. అనంతరం నూతనంగా ట్రాక్టర్లు, స్కూటర్ కొన్న వినియోగదారులకు మంత్రి తన చేతుల మీదుగా తాళాలు అందించి అభినందించారు. ఒక్కొక్క ట్రాక్టర్ పై సుమారు 40 వేల వరకు ధర తగ్గిందని, జీఎస్టి తగ్గింపు వలన తమకు ఎంతో మేలు జరిగిందని రైతులు మంత్రితో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమమద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక.



**అనంతగిరి మండలం అక్టోబర్ 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం లైసెన్సులు ఉన్న షాపుల్లోనే మద్యం క్రయ మద్యం క్రయ. విక్రయాలు జరగాలి తప్ప. అక్రమ మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపితే సంబంధిత వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయవలసి వస్తుందని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ అక్రమ బెల్ట్ షాపుల నిర్వాహకుల ను హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కాశీపట్నం. చిలకలగేగడ్డ. శివలింగపురం. దమ్ముకు. బొర్రా జంక్షన్. బీం పోలు. గుమ్మ కోట. పినకోట. జీనబాడు. ఎగువ శోభ.గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో అక్రమ మద్యం బెల్ట్ షాపులు నిర్వహించి నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యంఅమ్మకాలు జరుపుతున్నట్లు మండల ప్రజల నుండి ఎక్సైజ్ శాఖ అధికారులకు. పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో అరుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ స్పందించి. అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అమ్మకాలు జరుపుతున్న వ్యక్తులను గుర్తించి పిలిచిఅక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులను హెచ్చరించినట్లు సమాచారం. అధికారుల ఆదేశాలను ధిక్కరించిముందుకెళ్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీ.ఐ తెలిపినట్టు సమాచారం. అంతేకాకుండా నకిలీమద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు పోలీస్ శాఖ దృష్టిలోఉంది సమాచారం తెలిసిన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

## పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అక్టోబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 111 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 85.50 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 111 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 85.50 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు జతల దుస్తులు, సామగ్రి గల కిట్లను మంత్రి ఆనం పంపిణీ చేశారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు ఆరు లక్షల విలువైన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సదస్సు



**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** స్థానిక వైఎంఆర్ కాలనీలోని లేపాక్షి డిగ్రీ కళాశాలలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్, జీఎస్టీ ఆఫీసర్ వడ్డె హనుమంతరావు ప్రసంగిస్తూ జీఎస్టీ వలన విద్య, ఆరోగ్యం, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువుల - సేవల విషయంగ కలిగే లాభాలను వివరించారు. జీఎస్టీ చారిత్రక నేపథ్యాన్ని కూడా ఆయన విద్యార్థులకు సవిరంగా తెలిపారు. ప్రిన్సిపాల్ ఆర్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ ఫలితాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఓఐ ఆర్. నాగభూషణ శర్మ ఆర్థిక సంస్కరణలు, జీఎస్టీ ఆవిర్భావం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు సుధారాణి, అధ్యాపకురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ త్రవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు

- క్వారీలు , స్టోన్ క్రషర్ల యాజమానులు నిబంధనలు తప్పకుండా పాటించాలి
- తహసీల్దార్ ఆర్ వెంకటేష్, ఎస్. ఐ వెంకటేష్ రామానుజుల



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల పరిధిలో క్వారీలు , స్టోన్ క్రషర్లు నిర్వహించే యాజమానులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆర్ వెంకటేష్ ,ఎస్. ఐ సత్యన్నారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్వారీలలో కార్మికుల భద్రత అత్యంత అవసరమని తెలిపారు. పిడుగు పాటు నుండి రక్షణ వ్యవస్థల ఏర్పాటు ,కార్మికుల ఇన్సూరెన్స్ తో పాటు క్వారీలలో పేలుళ్లు జరిపేటప్పు హెచ్చరిక వ్యవస్థ సైరన్ వ్యవస్థ తదితర ఏర్పాట్లు గురించి వివరించారు. ఆయా ఏర్పాట్లు అన్ని పది రోజుల్లోపు పూర్తి చేయాలని ప్రతీ ఒక్క క్వారీ ,క్రషర్ పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్రమ మైనింగ్ త్రవ్వకాలు చేపట్టడం నిషేధమని ,అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సులు పొంది క్వారింగ్ చేసుకోవాలని ,కార్మికులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించాలన్నారు. క్వారీ తాలూకా నిర్వహణకు సంబంధించి సక్రమంగా రిజిస్టర్లు కూడా ఉండాలన్నారు.

## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి



**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని, ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర




**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు అర్బన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి బి రోడ్ నందు "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర "సందర్బంగా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన జీవనం గురించి చెప్తున్న వైద్యాధికారి డా హిమబిందు మరియు డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లుగార్లు, వారు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం జరుగుతుందని, మన నిత్య జీవిత ప్రయాణాన్ని పర్యావరణ రహితంగా సాగించాలని, పర్యావరణం పెంచడం కోసం మొక్కలు నాటి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని రూపొదిద్దాం అని, వాహన కాలుష్యాన్ని తగ్గిద్దాం అని, కాలుష్య రహిత వాతావరణంను తీర్చిదిద్దాలని, మనమందరం ఒకే బాటలో నడిచి స్వచ్ఛమైన గాలికోసం కృషి చేద్దామని, మనం జరుపుకొనే ఈ దీపావళి హానికర టపాసులు కాల్చకుండా సహజ దీపాల కాంతులతో పర్యావరణ రహిత దీపావళి గా జరుపుకొని ఆరోగ్యం గా వుండాలని తెలియచేసారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు మా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శోభారాణి, సి ఓ సుబ్బారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి భావి తరాలకు అందించడం మనందరి కర్తవ్యం

- వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు




**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కో ఆర్డినేటర్ బోవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించి అనంతరం బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటి తర్వాత క్యాంపస్ క్లీనింగ్ చేశారు వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలుష్య రహిత గాలి వలన ఆరోగ్యానికి ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ వెంకట రావు, హరిబాబు, యంబడి ఈశ్వరయ్య, శ్రీనివాసులు, పర్వీన్, గురమ్మ, మల్లిఖార్జున, రవిచంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు..!



**వరికుంటపాడు అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి సంతోష్)** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రమైన సొసైటీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, మండల క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ సర్పంచ్ ఆంద్రా బాల గురువారెడ్డి, ఆంద్రా శివరామిరెడ్డి, లింగం మాలకొండయ్య,ఆరికొండ వెంకటరత్నం, కామేపల్లి శ్రీనివాసులు,గుర్రం కొండలరావు, చంచల బొజ్జయ్య, టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ఉద్యాన పంటల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమము"



**అక్టోబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**నెల్లూరు వారి ప్రాంగణములో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ అనుభంధ రంగములలో అనుభమున్న పారిశ్రామిక వేత్తలు, రైతు ఉత్పత్తిదారుల ఫెడరేషన్/కంపెనీలు / సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రాసెసర్స్ మరియి అభ్యుదయ రైతులకు ఉద్యాన పంటల క్లస్టర్ల ఏర్పాటు మరియి లాభలు వాటి పైన ఉద్యాన శాఖ వారు తెలియచేసినారు.ఈ కార్యక్రములో మాట్లాడు తూ వారి సౌజన్యంతో ఉద్యాన పంటలలో క్లిప్పర్ల ఏర్పాటు కొరకు అవసరమైన విధి, విధానాలు, కి కావలసిన అర్హతలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు మరియి ద్వారా రైతులకు వచ్చు రాయితీలు, ఉద్యాన పంటలలో ప్రాసెసింగ్ చేయటం వల్ల వచ్చు లాభా మరియి యూనిట్ ఏర్పాటు కొరకు ఎచ్చు రాయితీలు, మొదలగు వాటి పైన క్షుణంగా వివరణ ఇచ్చినారు. రైతులకు వచ్చు ఇబ్బందులు, వాటిని ఎదుర్కొ నుటకు సంఘాల ఏర్పాటు మరియి పంటలను ప్రాసెసింగ్ చేసుకొనుటం వలన కలుగు లాభాలు మరియ ఉద్యాన శాఖ ద్వారా వబ్బు రాయితీలను తెలియచేసినారు. ఈ కార్యక్రములో వారు ఉద్యాన అధికారులు, అభ్యుధయ రైతుట, ప్రాసెసర్స్, రైతు సంఘాల పత్రినార్థులు, వ్యవసాయ అనుభంధ రంగరాల పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.



**అక్టోబర్ 18 : నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని శనివారం ఆత్మకూరు పోలీసు స్టేషన్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సమాజసేవలో పోలీసులు తమ వంతు పాత్ర పోషించడం సంతోష దాయమన్నారు. సుమారు వందమందికి పైగా రక్తదానం చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం అవసరమైన రోగులకు ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా సేకరించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వేణుగోపాల్, సిఐలు గంగాధర్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

చేస్తూ ఏపి కౌలురైతుల సంఘం వినతి



**పోడూరు, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కౌలురైతుల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కూటమి ప్రభుత్వం కొనసాగించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. కౌలురైతులకు రుణ గుర్తింపు కార్డులు, అన్నదాత సుఖీభవ, పంటరుణాలు ఇవ్వాలని పోడూరు తహశీల్దార్ కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం భూయజమానులు అంగీకరిస్తేనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని షరతులు పెట్టడంతో కౌలురైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అదే విధానాలను అమలు చేయడంతో నూటికి 40 మందికి కూడా వాస్తవంగా గుర్తింపు కార్డులు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములు, భూయజమానులు పంటలు పండిస్తున్న కౌలురైతులను కనీసం పంటనమోదు కూడా చేయనీయడం లేదన్నారు. అయినా సంబంధించిన అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులకు కానీ కౌలురైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. జిల్లా అధికారులు చెబుతున్నా గుర్తింపు కార్డుల సంఖ్య, పంటనమోదు పచ్చి బోగస్ అని విమర్శించారు. తక్షణమే కౌలురైతులందరికి గుర్తింపు కార్డులిచ్చి, పెట్టుబడిసాయం 20 వేలు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పోడూరు తహశీల్దార్ కి సీనియర్ అసిస్టెంట్ కృపారాజు ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు ఇంజేటి శేఖర్ బాబు, బూరాడి శ్రీనివాస్, కోట ఠాగూర్, గుబ్బల రామస్వామి, తానేటి వెంకటేశులు పాల్గొన్నారు.

# ఇంటికో చెట్టు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి.








- వాతావరణ కాలుష్యంలో నుంచి బయట పడాలంటే చెట్లు నాటడమే ఏకైక పరిష్కారం...!
- ఇళ్లల్లో చెత్తను వీధుల్లో వేయవద్దు...!
- అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్య సమస్యలకు కారణం...!
- స్వక్ష ఆంధ్ర స్వక్ష దివస్ సందర్భంగా 20 వ వార్డులో చెట్లు నాటిన చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి....!

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం ఒకటే పరిష్కారమని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 20 వ వార్డు రామచంద్రపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా రామచంద్రపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ 20వ వార్డు పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో చెట్లు నాటారు. అనంతరం పచ్చదనం పెంచడంతో పాటు బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి గారు మాట్లాడుతూ ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్ధ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె రామచంద్రపురం గ్రామ ప్రజలకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్ధ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు కత్తి శ్రీదేవి , కత్తి నాగరాజు ,ఏఇ, వెంకటేష్, పూజిత, మెప్మా సీఈఓ నర్మద, టిడిపి నాయకులు పెంచలయ్య , రమణారెడ్డి , మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ,మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకొల్లు ఏం సి పాలకవర్గానికి వందనం.. మహోత్సవానికి విచ్చేసిన వారికి అభివందనం

అత్యంత వైభవోపేతంగా ప్రమాణ స్వీకార మహోత్సవం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, అక్టోబర్ - 18 :** ప్రమాణ స్వీకారం చేసిన పాలకొల్లు ఏఎంసీ పాలకవర్గ కమిటీకి వందనం.. ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కూటమి పార్టీల పెద్దలు శ్రేణులు, కార్యకర్తలు అభిమానులకు అతిరథ మహారధులకు అభివందనం. ఈ కార్యక్రమం పాలకొల్లు ఎమ్మెల్యే రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.కోడి విజయభాస్కర్ అధ్యక్షుడిగా, పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి దాసరి రత్నరాజు ఉపాధ్యక్షుడిగా మరో 14 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో పోడూరు మండలం పెనుమదం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు నూటికుర్తి శ్యాంబాబు సతీమణి నూటికుర్తి విజయ కుమారి డైరెక్టర్ గా నియమితులయ్యారు. ప్రమాణ స్వీకారం మహోత్సవానికి విచ్చేసిన పోడూరు మండల టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, బంధువులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు, విచ్చేసి దాసరి రత్నరాజు, నూటికుర్తి శ్యాంబాబు, డైరెక్టర్ విజయ్ కుమారి దంపతులను సాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అభినందించిన వారిలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, పాలకొల్లు లంకలకోడేరు డిసి చైర్మన్లు పెన్మెత్స రామభద్రరాజు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, డీసీ వైస్ చైర్మన్ దేవళ్ల కోటి రామమోహన్, జిన్నూరు, పెనుమదం, వేడంగి సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్, కడలి ఆంజనేయులు, మేడిశెట్టి బుజ్జి, పెనుమదం, జిన్నూరు నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, కుక్కల సత్యనారాయణ, తంగేళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పాలవలస తులసిరావు, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, జిన్నూరు మాజీ ఉపసర్పంచి యరకల శ్రీనివాస్, సర్పంచులు ఎంపిటీసీలు సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు, దేవస్థానం చైర్మన్లు ట్రస్టీలు సభ్యులు, నీటి సంఘం డైరెక్టర్లు సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కబ్జాలు.దందాలు.దోపిడీలు. మోసాలు జరుగుతున్నాయి మేల్కొండి ప్రజలారా.

సీనియర్ విలేకరి శంకర్రావుసూచన.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** తినడానికి తిండి ఉండటానికి గూడు మానవునికి ఎంత ముఖ్యమో ఒక నిరుపేద రైతు బ్రతకడానికి భూమి కూడా అంతే ముఖ్యం అటువంటి భూమిని కోల్పోతే బ్రతుకే వ్యర్థం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల పరిధి గిరిజన గ్రామాలలో అనేక మంది రైతులు భూ కబ్జాదారులువలన మోసాలకుగురై వేలాది ఎకరాల భూములను కోల్పోయారు ఇది ముమ్మాటికి వాస్తవం.ఎక్కువ శాతం నాన్ షెడ్యూల్ ప్రాంతాలైన బీంపోలు. గుమ్మ కోట.గరుగుబిల్లి. వంటి ప్రాంతాలలలోనివసిస్తున్న నిరక్షరాశులయిన గిరిజనులు భూములు కోల్పోయి తినడానికి తిండి లేక కూలి పనుల కోసం మైదాన ప్రాంతాలకు తరలిపోతున్నారు. నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఎంతో విలువైన భూములు గిరిజనులకుఉండేవి కానీ నేడు ఆ భూములు భూ కబ్జాదారుల చేతిలోకి వెళ్లిపోయాయి. భూ కబ్జాదారులు అంటే వివిధ హొదాలలోఉన్న ప్రజా ప్రతినిధులు అనుకుంటున్నారా ముమ్మాటికి కాదు. ఎటువంటి రాజకీయ హొదా లేని అక్షరాలు కూడా సమంగా రాని వ్యక్తులు అనంతగిరి మండలంలో భూ కబ్జాలు దందాలు మోసాలు చేస్తున్నారు. అందుకే అనంతగిరి మండల సీనియర్ విలేకరిగా గిరిజన రైతులు బాధలను చూడలేక ప్రజా జ్యోతి పత్రికా ముఖంగా తగిన సూచనలు అందజేస్తున్నాను.గిరిజన ప్రజలారా మేల్కోండి లేకుంటే రానున్న రోజులలో పరిస్థితి చాలా విషమంగా ఉంటుంది. భూ కబ్జాలు. దందాలపై గిరిజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాల గురించి పత్రికలలో మండల విలేకరులు వార్తలు రాస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు అందుకే కబ్జాదారులపై ఫిర్యాదులు చేయండి మీకు ప్రతి పత్రిక విలేఖరి అండగా ఉంటారు భయపడొద్దు. మా సహకారం మీకుఎల్లవేళలా ఉంటుంది. భూ కబ్జా కోర్లను విచ్చలవిడిగా విడిచిపెడితే ప్రజా సమాజానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.మోసాలుచేస్తుంది ఎవరో కాదు ఏ పదవు లులేని చిల్లర గాళ్లు గుర్తుపెట్టుకోండి ప్రజలు చైతన్యం కావాలనేఉద్దేశంతోనే ఈ సందేశం ప్రజా జ్యోతి పత్రిక ద్వారా తెలియపరుస్తున్నాను. ఎమ్మెల్యేలు.ఎంపీలు ఎం.పీ.పీలు సర్పంచులు ఎం.పీ.టీ.సీలు వల్లఇటువంటి ఇబ్బందులు లేవు కానీ వారి పేర్లు చెప్పుకొని దందాలు జరుపుతున్నారు.

## నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయం చేయాలి..........



**చాగలమర్రి , అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )** చాగలమర్రి మండలంలో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొంది పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయం చేయాలని మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో శనివారం టీచర్లతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ దాక్షాయిని ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. నూతన ఉపాధ్యాయులు రికార్డులను సక్రమంగా నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురం మండలం



**అక్టోబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**తురిమెర్ల కలిచేడు మధ్యలో రోడ్డు పై ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న పిన్నేరు వాగు ప్రమాదమని తెలిసినా పినేరు వాగు దాటుతున్న వాహన దారులు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లోని పొదలకూరు రోడ్డు లో తురిమెర్ల కలిచేడు మధ్యలో ఉన్న పిన్నేరు వాగు రోడ్డు పై మూడు నుండి నాలుగు అడుగులు మేర ఉధృతంగా ప్రవహిస్తుంది,వర్షాలు డ్యాం నుండి వచ్చే నీటి వల్ల ఈ వాగు లో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది,పొదలకూరు గూడూరు కు వెళ్ళే ప్రధాన రహదారి కావడం తో ప్రజలు ప్రమాదమని తెలిసినా వాగును దాటుతూ ఉన్నారు, అధికారులు స్పందించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండు రోజుల పాటు గ్రామంలో నీటి సరఫరాకు అంతరాయం

- పట్టణ వాసులు గమనించి సహకరించాలి
- పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు గ్రామానికి నీటి సరఫరా చేస్తున్న లైదాం నుండి వస్తున్న పంపింగ్ లైన్లు కొల్లిపేట గ్రామం వద్ద గల నీరు పారె కాలువలో మరమత్తులు గురి అయ్యాయని పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు తెలిపారు. దీంతో పైప్ లైన్ బాగు చేయించడానికి రెండు వైపులా ఇంజన్ సదుపాయంతో నీటిని తోడించాల్సి ఉంటుందన్నారు. ఈ మరమ్మత్తులకు కొంత సమయం పడుతుందని కావున రానున్న రెండు రోజుల పాటు గ్రామంలో పూర్తి స్థాయిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం దన్నారు. గ్రామస్తులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి )** పట్టణంలో ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 16 మందికి రూ. 8.53 లక్షల విలువైన పంపిణీ చేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ నిధి పెద్దసహాయమని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు.నందవరం మండలంలో ఇప్పటి వరకు 122 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 1 కోటి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అందుకున్నారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం టిడిపి నాయకులు దేశాయ్ మాధవరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు మహేష్, నందవరం మండల అధ్యక్షులు మాచాపురం కాశీం వలి, చిన్న రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసా పురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు.



**రుద్రవరం అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కర్నూలు, కడప ,నంద్యాల ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# విజయవాడలో దారుణం

**ఒంటరి మహిళను చూడకుండా ఒక మహిళ న్యాయవాదిని పై దాడి చేసి ఇంట్లో సామాన్లను స్మశాన వాటిక వద్ద పారవేసిన విచిత్రం**



**విజయవాడ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ప్రతినిధి:**రాష్ట్ర రాజధాని నడి బొడ్డు విజయవాడ,గుణదల లో అమానుష ఘటన చోటుచేసుకున్నది. ఓ మహిళా న్యాయవాది పై ఇంటి యజమాని గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి దాడి చేసి, దౌర్జన్యం గా ఇంట్లో ఉండే సామానులను స్మశాన వాటిక పక్కన పడేసిన ఘటన చోటు చేసుకుంది. ఒంటరి మహిళ అని కూడా చూడకుండా నడిరోడ్డుపైనే ఆమెను దుర్భషలాడి కట్టు బట్టలతో రోడ్ పైనే వదిలివేయటం దుర్మార్గమని మహిళా న్యాయవాది మణి ప్రియా కన్నీరు మున్నీరు గా విలపిస్తూ పాత్రికేయుల ముందు వాపోయింది. ఈ ఘటనను స్తానికులు కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది మీడియా కంట పడింది.బాధితురాలిని పాత్రికేయులు సంప్రదించగా తనకు తన తన భర్తకు మధ్య కొంత కాలంగా గొడవలు ఉన్న నేపథ్యంలో లో తన కుమారుడు తో కలిసి గుణదల ఇంద్ర ప్రస్తా కాలనీ లో నివాసం ఉంటుంది.ఇంటి యజమాని కి తన భర్తకు బంధుత్వం ఉన్న నేపథ్యంలో ఇల్లు కాళీ చేయాలనీ యజమాని ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో లో కొంత సమయం కావాలని కోరినా వినకుండా దౌర్జన్యం గా కొట్టి బయటకు నెట్టి ఇంటికి తాళం వేశారని వాపోయింది. కోర్ట్ ఇచ్చిన తాత్కాలిక స్టే ఆర్డర్ ఉందని చెప్పిన వినకుండా రోడ్ మీద పడేసారని తెలిపారు. ఈ విష్యం పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడం కూడా జరిగిందన్నారు. తనకు తక్షణమే న్యాయం చేయాలనీ కోర్ట్ ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకోని రక్షణ కల్పించాలని న్యాయవాది మణి ప్రియా కోరారు.

# సాక్షి పత్రిక ఎడిటర్, బ్యూరో ఇన్చార్జిలు పై అక్రమ కేసులు బనాయించి వేధింపులుకు గురిజేయడం అప్రజాస్వామికం..





గురిచేయడం

ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బర్ల లోవరాజు

**కాకినాడ జిల్లా అక్టోబర్ 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా సాక్షి దినపత్రికలో పనిచేస్తున్న సాక్షి ఎటిటర్ ధనంజయెడ్డి, నెల్లూరు బ్యూరో ఇన్చార్జిలపై అక్రమంగా కేసులు బనయించి వేధింపులకు అప్రజాస్వామికమని ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బర్ల లోవరాజు అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండల పాత్రికేయులు ఆధ్వర్యంలో తాసిల్దార్ ఎం సూర్యప్రభకు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించొద్దంటూ పాత్రికేయులు వినతి పత్రం అందించారు. విచారణ పేరుతో పోలీసులు వేధింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి గళ్ళా కృష్ణమోహన్, సీనియర్ పాత్రికేయులు ఎస్వీ సోమేశ్వరరావు , ఆర్ విజయ మురళి, ప్రగడ రామకృష్ణ, సిహెచ్ సుధీర్, కె సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కా సాయిబాబు నాయుడు ఇంట నెలకొన్న సందడి






**- ఘనంగా మేనకోడలి వివాహా వేడుక**

**- హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ నేతలు**

**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు ఇంట సందడి నెలకొంది. రోటరీ ఉత్తరాంధ్ర గవర్నర్ మక్కా అప్పలనాయుడు మేనకోడలు , జి సిగడాం మండలం నడికివలస గ్రామ సర్పంచ్ బాలి రమేష్ ల వివాహ వేడుక శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ,మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం,ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి చిన్న శ్రీను , మాజీ పార్లమెంట్ సభ్యులు కొండపల్లి అప్పలనాయుడు , పాలకొండ ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ , శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ , మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లనా చంద్ర శేఖర్ , ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ,శ్రీకాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సిరిపురపు జగన్మోహన్ , ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే నీలకంఠం నాయుడు , ఆమదాలవలస ఇంచార్జి మొదలవలస రమేష్ , శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ , జిల్లా మున్సిపల్ చైర్మెన్ మెంటాడ పద్మావతి , బొబ్బిలి మున్సిపల్ చైర్మెన్ సావు , మురళీ కృష్ణ ,వంగర ఎంపీపీ ముఖర్జీ ,మాజీ ఎంపీపీ బొత్స వాసు నాయుడు , జెడ్పీటీసీ సభ్యులు సుదర్శన్ రావు , సంతకవిటి మాజీ ఎంపీపీ కొల్ల అప్పల నాయుడు ,రాజాం ఎంపీపీ లావేటి రాజగోపాల్ , మాజీ ఎంపీపీ జి విష్ణు , చీపురుపల్లి ఎంపిపి ఇప్పిలి అనంతు నాయుడు , జెడ్పీటీసీ సభ్యులు పలిరెడ్డి శ్రీనివాస రావు , మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలు నాయుడు , మెరకముడుదాం. ఎం తాడ్డి. వేణు నాయుడు , మాజీ ఎంపీపీ తాడ్డి సన్యాసి నాయుడు. , రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయికుమార్ , జడ్పీటీసీ తొంపాల్ సీతారాం , జి. సిగడం ఎంపీపీ వేంకటరమణ జడ్పీటీసీ కాయల రమణ ,తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కుమారపు జనసేన పార్టీ అధ్యక్షులు మీసాల. రవికుమార్ , వివిధ గ్రామాల సర్పంచ్లు ,ఎంపీ. టీ. సి. లు. ఉపాధ్యాయ సంఘ నాయకులు ,వివిధ. స్వచంద సంస్థ నాయకులు , రాజాం పుర ప్రముఖులు ,వైద్య నిపుణులు ,న్యాయ వాదులు , రొటరి క్లబ్ ,జి. సి క్లబ్ లైనస్ క్లబ్, బ్లడ్ బ్యాంకు. ప్రతినిధులు, పత్రికసంపాదకులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ఉడతా అప్పారావు కుటుంబానికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** సీనియర్ జర్నలిస్టు, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉడతా అప్పారావు కుటుంబానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ శనివారం పరామర్శించారు. అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకాలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ శనివారం ఉడతా అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి తమ కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడమే కాకుండా, ఉడతా నూకాలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు యల్లపు దొరబాబు, కిర్లంపూడి మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, ఎస్ ఎం సి చైర్మన్ బోండా రమణ, మాదారపు వీరబాబు, చిక్కాల కల్కి భగవాన్, నాగపోయిన శివ, బోండా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.వారితో పాటు కిర్లంపూడి సొసైటీ మాజీ చైర్మన్ చదలవాడ బాబి, ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల వెంకటరత్నం, పెద్దాపురం మాజీ జెడ్పిటిసి బంగారు కృష్ణ, ది



కిర్లంపూడి ప్రెస్ క్లబ్ కార్యదర్శి తుమ్మల సుబ్బు, కోశాధికారి శరకణం నాగేంద్ర, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బత్తిన సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ముద్రగడ రమేష్ , మద్రా, చిట్టిబాబు, మురా చంటిబాబు, చెప్పుల రాంబాబు, యనమల జ్యోతిబాబు, కిర్లంపూడి, చిల్లంగి, జగపతి నగరం గ్రామాలకు చెందిన పలువురు అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రత ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి




**రుద్రవరం అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** పరిసరాల పరిశుభ్రత తోనే కాలుష్యాన్ని నివారించవచ్చని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగముగా వాయు కాలుష్య నివారణ చర్యలు పైమండల పరిషత్ కార్యాలయం నుంచి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, మొక్కలు నాటాలని స్లోగన్లను పలుకుతూ అమ్మవారు శాల నాలుగు రోడ్ల కూడలి వరకు వ్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరివేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, రుద్రవరం పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి రామకృష్ణ, టిడిపి నాయకులు గురుమూర్తి, మండల పరిషత్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు , పంచాయతీ , సచివాలయ సిబ్బంది , ఉపాధి ,వెలుగు సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగానికి నివాళులు..


**చిన్నమాచనూరు పంచాయితీ యువకులకు కృతజ్ఞతలు..!**

**స్థానిక ఎస్సై కాసుల శ్రీనివాసరావు**



**మర్రిపాడు అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్ )** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఆత్మకూర్ సబ్ డివిజన్ పోలీస్ మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిపాడు ఎస్సై కాసుల శ్రీనివాసరావు పాల్గొని చిన్నమాచానూరు పంచాయతీ పిలుపుమేర యువకులకు పాల్గొని, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ అమరవీరుల త్యాగానికి రక్తదానం నిర్వహించిన చిన్నమాచనూరు యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దొంగలు బాబోయ్..... దొంగలు....




**సూళ్లూరుపేట అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రైవేట్ మైనింగ్ చెక్పోస్టులో.... దొంగలుగా మారిన మైనింగ్ ఉద్యోగులు... ..ప్రభుత్వ విద్యుత్ని దోచేస్తున్నారు.... విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటున్నారు... .సూళ్లూరుపేట లో విద్యుత్ శాఖ అధికారుల వైఫల్యం.. ..దొంగల పాలిటవరం.....తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ప్రైవేట్ మైనింగ్ చెక్ పోస్ట్ సిబ్బంది ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ శాఖ కరెంటును అత్తగారి సొమ్ము వలె ఇష్టానుసారంగా వాడుకుంటున్నారు.... విద్యుత్ శాఖ అధికారులు ఏమో అప్పలంగా అవినీతి సొమ్మును ప్రతినెల అందిన కాడికి దోచేస్తున్నారు...సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో సదరు ప్రైవేట్ మైనింగ్ చెక్ పోస్ట్ లు మూడు ప్రాంతాలలో వెలసి ఉన్నాయి... ఒక్క దానికి కూడా మీటర్ లేదు... ఇష్టం వచ్చినట్లు కరెంటు స్తంభాలకు వైర్లు తగిలించుకుని దొంగ కరెంటును దర్జాగా వాడుకుంటున్నారు.దొంగ కరెంటు విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులను విలేకరు వివరణ కోరగా ఒకరిమీద మరొకరు కుంటి సాకులు చెప్పుకుంటూ కంత్రి నవ్వు నవ్వుతున్నారు.పేద ప్రజలు కరెంట్ బిల్లు కట్టడం ఒకటి రెండు రోజులు లేట్ అయితే విద్యుత్ శాఖ అధికారులు పేదవారిని పాకిస్తాన్ వారిలా భావించి నిర్ధాక్షణంగా కరెంటు కట్ చేసి తమ ప్రతాపం ఏమిటో పేదవారికి చూపిస్తారు.విద్యుత్ శాఖ అధికారులు ప్రైవేట్ మైనింగ్ చెక్పోస్టుల మీద మీ ప్రతాపం ఎందుకు చూపించరు... అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ శాఖ అధికారుల అవినీతి ఆగడాలను అడ్డుకొని ప్రైవేట్ మైనింగ్ చెక్పోస్టులకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

**- జిల్లా ఎస్పీ**



**బాపట్ల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. వెంకట స్వామి సతీమణి హేమలతకు రూ.1 లక్ష అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కును జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కుటుంబాల సమస్యల పరిష్కారానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. అంకితభావంతో పనిచేసే సిబ్బందిని కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అందించే బెనిఫిట్స్ త్వరగా చేరేలా చర్యలు తీసుకుంటాం ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరింటెండెంట్ కే. రాధ పాల్గొన్నారు.

## ప్రవేట్ స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు




**ఆళ్లగడ్డ అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** .ఆళ్లగడ్డ పట్టణంలోని అహోబిలం రోడ్డులో శనివారం సాయంత్రం నంద్యాల ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రవి శంకర్ నాయక్ అకస్మికంగా ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రవేట్ బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ అలాగే హెవీ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎవరైనా త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ప్రాంతీయ రవాణా అధికారి రవి శంకర్ నాయక్ హెచ్చరించారు.

# గాలిలోని కాలుష్యాన్ని నియంత్రించండి




**శిరివెళ్ల అక్టోబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్** ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి ఇంద్రావతి మండల పరిధిలోని యర్రగుంట్ల లోని ఎస్ జి టి ఆర్ యం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్య రహిత గాలి, అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి కీలకోపన్యాసం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ప్రకారం ప్రతిఏటా కాలుష్య వలన మిలియన్ల జనం మృత్యువాత పడుతున్నారని కాబట్టి ప్రజలందరూ వాయు కాలుష్యం2.4 మిలియన్ల జనం మృత్యువాత పడుతున్నారుఅని కాబట్టి ప్రజలందరూ వాయి కాలుష్య కారణాల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు. విచ్చలవిడిగా ఏసీలు, మోటార్ వాహనాలు, ఫ్రిజ్లు వాడ రాదని హితవు పలికారు. కళాశాల ఎన్ ఏ ఎస్ ఏ కన్వీనర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెంది న దేశాలలో గాలి కాలుష్య కారణంగా గుర్తింపబడిన నిషేధించడం జరిగిందని మనదేశంలో ఉనికిలో ఉండడం చాలా ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఈ విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్ధనుడు మాట్లాడుతూ గాలి కలుషితం వలన భూగోళంపై మానవాళి మనగడకే ముప్పు పొంచి ఉందని అభివృద్ధి పేరుతో వాతావరణాన్ని నాశనం చేయరాదన్నారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గాలి కాలుష్య నియంత్రణ పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భము గా పవర్ సొల్యూషన్ ప్రతినిధి మాట్లాడుతూ ప్రతినిధులు పీఎం సూర్యఘర్ అంశం గురించి వివరంగా తెలియజేశారు. సోలార్ యూనిట్ల స్థాపనకు బ్యాంకులు మంజూరు చేస్తున్న సబ్సిడీల గురించి ప్రోత్సాహకరమైన విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతగా సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా .

### ఉదయగిరిలో సైకిల్ ర్యాలీ..!



**ఉదయగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి పట్టణమునందు శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ.. పకృతి పరంగా వచ్చే గాలిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా సేల్స్ టాక్స్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేటలో టపాసుల దుకాణాలను ప్రారంభించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**రాజంపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)**రాజంపేట టౌన్ పరిధిలో నేడు శనివారం మధ్యాహ్నం దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు రిబ్బన్ కట్ చేసి ఆయనకు దుశ్యాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసిన షాపుల యజమాన్యం ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆనందంగా దీపావళిని ఘనంగా జరుపుకోవాలని అలాగే ప్రతి కుటుంబం లో పిల్లలు మరియు యువత టపాసులు కాల్చేటప్పుడు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తలు పాటించాలని అలాగే ప్రతి కుటుంబంలో దీపావళి జీవితాలలో అంధకారాన్ని పోగొట్టి వారి కుటుంబాల్లో వెలుగులు నింపేలా చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు టపాసులు షాప్ యాజమాన్యం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు పిలుపునిచ్చిన మంత్రి








**బాపట్ల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామ పంచాయతీలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలు తడి, పొడి చెత్తలను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అప్పగించాలన్నారు. వ్యర్థాలను వేరు చేసి వర్మీ కంపోస్టు ఎరువులుగా తయారు చేసి రైతులకు అందజేయాలని చెప్పారు. మేదరమెట్లలో పారిశుధ్య కార్మికులను పెంచి శుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రామంలో 80 లక్షల రూపాయలతో మరుగుకాలువలు నిర్మించామని, రెండో దశలో రూ. 2 కోట్లు వ్యయంతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తామన్నారు. ఎస్టీ కాలనీలో సిఎస్ఆర్ నిధులతో రూ. 25 లక్షల సైడ్ కాలువలు మంజూరు చేశామని, జల జీవన్ మిషన్ ద్వారా రూ. 3 కోట్లతో త్రాగునీటి సరఫరా కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అద్దంకి, రేపల్లెతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి ఇంటికి ఒక మొక్కను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ప్రతినెల చిత్తశుద్ధితో అమలు చేస్తామని, జిల్లా మొత్తాన్ని ఓడీఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. లవన్న, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ, జిల్లా విద్యాధికారి పురుషోత్తం, ఆర్‌డబ్ల్యుఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ అనంతరాజు, ఆర్‌డిఒ చంద్రశేఖర్, తహసిల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**బద్వేల్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశ చార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన తో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయ దాతలుగా మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సతీమణి వసంత లక్ష్మి, దొడ్ల పాల డైరీ అండ్ టీ స్టాల్ యజమాని పాపిశెట్టి వీరాంజనేయులు సతీమణి రాజేశ్వరి పెద్ది మెన్స్ వేర్ పెద్ది సుధాకర్ సతీమణి వసంతలక్ష్మి, చంద్రమోహన్ సతీమణి సుభాషిని,లక్ష్మి నారాయణ రెడ్డి సతీమణి స్వర్ణలత, ఆదినారాయణ సతీమణి సౌజన్య, కొణతాలపల్లి శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు తెల్లవారుజామున స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి వారికి స్వామి వారి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వహకులు వల్లంకొండు వెంకటరమణ, మేనేజర్ మాడపూరు వెంకటరమణ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో కుప్పం సుధాకర్, ముచ్చర్ల సుజాత, ప్రవీణ్, వల్లంకొండు ధనలక్ష్మి తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి






**బద్వేల్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆర్డీవో చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అర్బన్ సిఐ లింగప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం జరుగుతుందని, మన నిత్య జీవిత ప్రయాణాన్ని పర్యావరణ రహితంగా సాగించాలని, పర్యావరణం పెంచడం కోసం మొక్కలు నాటి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని రూపొదిద్దాం అని, వాహన కాలుష్యాన్ని తగ్గిద్దాం అని, కాలుష్య రహిత వాతావరణంను తీర్చిదిద్దాలని, మనమందరం ఒకే బాటలో నడిచి స్వచ్ఛమైన గాలికోసం కృషి చేద్దామని, మనం జరుపుకొనే ఈ దీపావళి హానికర టపాసులు కాల్చకుండా సహజ దీపాల కాంతులతో పర్యావరణ రహిత దీపావళి గా జరుపుకొని ఆరోగ్యం గా వుండాలని తెలియచేసారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఎస్ బి వి ఆర్ కాలేజీవరకు అధికారులు అందరూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేతన దారులకు 100 రోజుల పని కల్పించడమే ధ్యేయం

**- టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** వేతనదారులకు 100 రోజుల పని కల్పించడమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యమని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు అన్నారు. పొందూరు మండలం రాపాక గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేతనదారుల నుండి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వేతనదారులకు శ్రమకు తగ్గ వేతనం లభిస్తుందా లేదా అని పనికి తగ్గ వేతనం లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి గుర్తించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం 2014 - 19 తెలుగు దేశం ప్రభుత్వం లో మంజూరు అయిన ఇళ్లు కట్టు కొనేవారికి కొంతమందికి ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ పథకం కింద పెండింగ్ లో ఉన్న డబ్బును రూ. 2275 అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , వేతనదారులు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులు రాయితీకి నమోదు చేసుకోవాలి



**బాపట్ల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలోని ఆక్వా రైతులు విద్యుత్ రాయితీ పొందేందుకు తమ పేర్లను గ్రామ, వార్డు సచివాలయాలలో నెలరోజుల్లోపు నమోదు చేసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో జరిగిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,ప్రభుత్వం ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ,1.50 రాయితీ ఇస్తోంది. ప్రతి రైతు ఈ ప్రయోజనం పొందేలా సమగ్ర నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి అని తెలిపారు. అసైన్డ్ భూముల నిర్ధారణ, ఏపీ సేవ పేమెంట్లను త్వరగా ముగించడం, కౌశల్యం వర్క్ ఫర్ హోమ్ శిక్షణ పూర్తిచేయడం వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలు సచివాలయాల ద్వారా అత్యధికంగా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడం రాష్ట్రానికి ఆదర్శమని ఆయన అభిప్రాయపడ్డారు. పాన్, ఆధార్ నవీకరణలు, అపార్ ఐడి నమోదు, తల్లికి వందనం లబ్ధిదారుల బయోమెట్రిక్ ధృవీకరణను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో తాగునీటి నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇ-పంట నమోదును, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 118 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు, టార్పాలిన్ బట్టలు సిద్ధంగా ఉంచాలని, రైతుల సౌకర్యార్థం కమాండ్ కంట్రోల్ రూమ్, కాల్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, వ్యవసాయ శాఖ డీడీ అన్నపూర్ణ, డీఈవో పురుషోత్తం తదితర అధికారులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ సందర్భంగా పోరుమామిళ్ల సర్కిల్ ఫరిధి లోని ప్రజల భద్రత కోసం క్రింది సూచనలు పాటించాలి

**అక్టోబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** 1.ప్రభుత్వ అనుమతి ఉన్న వారు మాత్రమే టపాసుల స్టాళ్లు/దుకాణాలు ఏర్పాటు చేయాలి. లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్మినట్లయితే కేసు నమోదు చేయబడును. 2. అధికారులు నిర్ణయించిన ప్రదేశాల్లోనే స్టాల్లు ఏర్పాటు చేయాలి. ఇళ్లల్లో, నివాస ప్రదేశాల వద్ద అమ్మరాదు 3.టపాసులు అధికారిక లైసెన్స్ కలిగిన తయారీదారుల నుండి మాత్రమే కొనుగోలు చేసి అమ్మాలి. 4.నాణ్యత లేని లేదా నకిలీ పటాకులు విక్రయించరాదు. 5.స్టాళ్ల వద్ద ఫైర్ ఎక్స్టింగ్విషర్, నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలి. 6.దుకాణం వద్ద పొగ త్రాగడం, అగ్ని వెలిగించడం పూర్తిగా నిషేధించాలి. 7.టపాసుల ప్యాకెట్లపై తయారీదారు పేరు, సేఫ్టీ సూచనలు ఉండేలా మాత్రమే విక్రయించాలి. 8.టపాసులు అమ్మే స్టాల్లల్లో చిన్న పిల్లల తో పని చేయించరాదు వినియోగదారులు పాటించవలసినవి: 1. ఎల్లప్పుడూ లైసెన్స్ ఉన్న దుకాణాల నుండి మాత్రమే పటాకులు కొనుగోలు చేయాలి.2. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి 3. టపాసులు కాల్చేటప్పుడు నీటి బకెట్ లేదా ఇసుక దగ్గర ఉంచాలి. 4. టపాసులు కాల్చేటప్పుడు కాటన్ బట్టలు ధరించడం మంచిది, నైలాన్ వస్త్రాలు తప్పించాలి.5. టపాసులు రోడ్లపై, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో కాల్చకూడదు. 6. టపాసులు కాల్చేటప్పుడు జంతువుల దగ్గర, ఆసుపత్రులు, పాఠశాలలు వద్ద కాల్చకుండా జాగ్రత్త పడాలి. ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా దీపావళి జరుపుకోవాలి.డి శ్రీనివాసులు సి ఐ పోరుమామిళ్ల సర్కిల్



# ఒక దొంగ..ఇంకో దొంగ గురించి మాట్లాడటం విడ్డూరం...

ఉయ్యూరు రమణ!

**జి.కొండూరు:( అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మైలవరం నియోజకవర్గం గౌడ కులం, బీసీ సెల్ ఉపాధ్యక్షులు వుయ్యూరు రమణ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...దొంగలు...దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు పజ్జూరు శ్రీ కాంత్, జోగి రమేష్ ఉద్యోగాన్ని అమ్ముకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పజ్జూరు శ్రీకాంత్...నీకు తొలిసారిగా వైన్ షాపులో అప్పట్లో ఉద్యోగం ఇప్పించింది ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అని,అప్పట్లో నువ్వు వైన్ షాప్ లో ఉంటూ ఫ్రాడ్ చేయడం వల్ల ఎక్సైజ్ అధికారులు నీ ఉద్యోగాన్ని తొలగించారన్నారు. అలాగే వైన్ షాపులో ఉంటూ నువ్వు అవినీతి, అక్రమాలకు పాల్పడటం వల్ల ఎక్సైజ్ అధికారులు ఒకటికి రెండు,మూడు, నాలుగు సార్లు నిన్ను రెడ్ హ్యాండెడ్ గా మద్యం బెల్ట్ షాపులకు అమ్ముతుంటే పట్టుకొని అధికారులు నీ ఉద్యోగం తొలగించారన్నారు.నిన్ను కాపాడేందుకు ఏ అవకాశం లేక అంతటా...మీడియాలో నీ ఫ్రాడ్ గురించి విచ్చలవిడిగా ప్రచారం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నీ ఉద్యోగం తొలగించారు,తప్పితే ఇందులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రమేయం ఏమి లేదని,ఇక షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం విషయానికి వస్తే అవినీతికి పాల్పడిన శ్రీకాంత్ అనే దొంగ మరో దొంగ జోగి రమేష్ వద్దకు వెళ్ళాడని,ఇక్కడ ఒక దొంగ...మరో దొంగకు సపోర్ట్ చేశాడన్నారు.అలాగే అవినీతి నాయకుడు జోగి రమేష్, అవినీతికి పాల్పడిన శ్రీకాంత్ అనే నీకు మద్దతు పలికాడన్నారు.దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని,ఎలాగైతేనే డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ పోస్టు ఉద్యోగం అమ్ముకున్న మాట వాస్తవమని ఒప్పుకున్నందుకు ధన్యవాదములు అని, ఉద్యోగం కోసం జోగి డబ్బులు గుంజిన విషయం ఎమ్మెల్యే కి చెప్పబట్టి, ఆయన కూడా దీనిపై చాలా సీరియస్ గా చర్యలు చేపట్టి తిరిగి డబ్బులు రికవరీ చేయించడం జరిగిందని,ఆపై జోగి రమేష్ బాధితుడైన బడుగు సాయికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషితో, ఆయన ఆదేశాలు పాటిస్తూ వుయ్యూరు నరసింహారావు, పజ్జూరు వెంకయ్య గెయిల్ కంపెనీలో ఉద్యోగం ఇప్పించడం జరిగిందన్నారు.దేవుడి గుడిలో ప్రమాణాలు, తడిబట్టలు ఇవ్వన్నీ అనవసరం...శ్రీకాంత్ అని ఉయ్యూరు రమణ ప్రశ్నించారు. ఇక్కడ ఒక ఎస్సీకి ఇచ్చిన ఉద్యోగాన్ని తీసేసి జోగి, నువ్వు కలిసి అమ్ముకున్నారు. ఆ ఉద్యోగాన్ని ఎవరైతే నష్టపోయారో తిరిగి అదే ఎస్సీ యువకునికి తిరిగి ఉద్యోగాన్ని ఎమ్మెల్యే ఇప్పించడం జరిగిందని, ఆపై మీ బావమరిది బడుగు సాయికి కూడా డబ్బులు రిటర్న్ చేయించి, గెయిల్ లో ఉద్యోగం ఇప్పించి ఇద్దరికీ న్యాయం చేసిన ఘనత ఎమ్మెల్యే వసంత దన్నారు. మీ బావమరిదికి కూడా మా ఎమ్మెల్యే వసంత న్యాయం చేశాడనే అన్నమాట వాస్తవం కాదా! ఇదే అసలు నిజం...ఇదే నిజం అని ఉయ్యూరు రమణ తెలిపారు.ఇకనైనా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పై తప్పుడు ప్రచారం మానుకోవాలని,దయచేసి గౌడ కులాన్ని అడ్డం పెట్టుకుని వాస్తవాలు సమాధి చేయవద్దని ఉయ్యూరు రమణ తెలిపారు.



# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ






అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నాడు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ, చెట్లు నాటడం వలన కలిగే పర్యావరణ ప్రయోజనాలను వివరించారు. పచ్చదనం పెరుగడం, శుద్ధమైన వాయువు లభించడం, కాలుష్య నివారణ, సమయానికి వర్షాలు పడటం, జీవవైవిధ్యం కాపాడబడటం వంటి అంశాలు చెట్ల ద్వారా సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాల హితార్థం కోసం కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలనిపిలుపునిచ్చారు .కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ "చెట్లు నరికితే ఇక్కట్లు, చెట్లు ప్రగతికి మెట్లు" అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానికి జీవం పోసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆక్సిజన్ నిల్వలు పెరగాలంటే మనందరం పచ్చదనం పెంపొందించడంలోభాగస్వాములం కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, ఎన్ఎస్ఎస్ మెంబర్ పావని, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను స్వీకరించి, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ప్రతిజ్ఞ చేసి, "పచ్చని భూమి ఆరోగ్యకరమైన భవిష్యత్తు" అనే సందేశాన్ని నినదించారు.

## బద్వేల్ నియోజకవర్గ టిడిపి పగ్గాలు వీరారెడ్డి గారి కుటుంబానికి కా లేక మరొక్కరికా మార్పు ఉందా.

ఈమధ్య వస్తున్న పుకార్లు ఎంత మాత్రం నిజం



**గోపవరం అక్టోబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేల్ నియోజకవర్గ టిడిపి పగ్గాలు కీ,శే, వీరారెడ్డి కుటుంబానికి కాకుండా మరొకరికి చేతికి వస్తాయి అనుకోవడం మూర?త్వం.. ప్రెస్ మీట్ లో సీనియర్ టిడిపి నాయకుడు ఐజయ్య కుటుంబం ఎక్స్ కౌన్సిలర్ సమ్మెట అబ్రహం కామెంట్స్ .అలాగే ఆయన మాట్లాడుతూ..బద్వేల్ టిడిపి ఇన్చార్జి మార్పుపై గత రెండు రోజులుగా కొన్ని మీడియాలలో మరియు సోషల్ మీడియాలో వస్తున్న వార్తల విషయంలో టిడిపి క్యాడర్ అధైర్య పడద్దని సూచన..బద్వేల్ నియోజకవర్గంలో టిడిపి పార్టీలో ఏ నాయకుడైనా ఎదిగాడు అంటే అది కేవలం విజయమ్మ కుటుంబం పెట్టిన భిక్ష. అందరికీ తెలుసు అలాంటిది.ఈరోజు బద్వేల్ టిడిపి ఇన్చార్జి పదవిని దక్కించు కొవలనె కేవలం స్వార్థంతొ కొంతమంది,టిడిపి అధిష్టానంతో లాభింగ్ చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కడప జిల్లాలో వైఎస్ కుటుంబానికి తట్టుకొని నిలబడ్డ ఏకైక కుటుంబం బిజీ వేముల వీరా రెడ్డి వారి కుమార్తె విజయమ్మ కుటుంబం. మాత్రమే అలాంటిది ఈరోజు విజయమ్మ కుటుంబానికి సంబంధం లేకుండా తమ స్వార్థం కోసం టిడిపి అధిష్టానంతో ఎవరు లాలూచీపడిన వ్యర్థమే.కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ టిడిపి ఇన్చార్జిగా అధిష్టానం నియమిస్తున్నట్లు వస్తున్న వార్తలను బద్వేలు యోజకవర్గం లోని టిడిపి కార్యకర్తలలు, నాయకులు అధైర్య పడగొద్దని సూచించారు.

## పామిడిలో స్వర్ణ. ఆంధ్ర. స్వచ్ఛ ఆంధ్ర..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీ లలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్ ఎయిర్. నిర్వహించినట్లు ఎంపీడీఓ తేజోష్ణ తెలిపారు. శనివారం పామిడి గ్రామ పంచాయతీ వద్ద మొక్కలు నాటారు. మానవహారం నిర్వహించి, సైకిల్ ర్యాలీ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అన్ని గ్రామ పంచాయతీల వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు...

## బాపట్లలో స్వచ్ఛ ఆంధ్ర, సూపర్ జి.ఎస్.టి కార్యక్రమలో ఎమ్మెల్యే




**బాపట్ల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోని యస్.ఈ కార్యాలయంలో సూపర్ జి.యస్.టి సూపర్ సేవింగ్స్ మరియు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు .కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే ఒక మొక్కను నాటుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తుచేశారు. తర్వాత ఎలక్ట్రికల్ విభాగం ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌ను పరిశీలించి, సూపర్ జి.యస్.టి సూపర్ సేవింగ్స్ పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్.డీ.ఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా, బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఎస్.ఈ, ఇతర అధికారులు, మునిసిపల్ సానిటరీ సయ్యద్ నజీర్ సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, అలాగే జి.ఎస్.టి సంబంధిత అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తీసుకున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

లంక లీతీష్

లబ్ధిదారులకు చెక్కుల అందజేత!



**జి.కొండూరు:( అక్టోబర్ 18 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు లంక లితీష్,తదితర నాయకులతో కలిసి శనివారం మైలవరం లో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయం నందు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగానే లంక లితీష్ మాట్లాడుతూ....పేదలందరికి అత్యుత్తమ వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని,ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదలకు పెన్నిదిలా మారిందని...కూటమి ప్రభుత్వంలో పాలన అభివృద్ధే లక్ష్యంగా జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో సత్వరమే ఆర్థిక సహాయం అందుతుందని లంక లితీష్ తెలిపారు. అలాగే మైలవరంలోని ఏం. సాగర్ 30,800 రూపాయలను,ఇస్లావత్ జగన్ లకు 42800 రూపాయలను చెక్కుల రూపంలో అందచేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు యువత, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com